సాక్షి 24|7

జగిత్యాల

బుధవారం 23-8-2017



చెత్త సేకరిస్తున్న కార్మికులు

తప్పులు..తిప్పలు



కోరుట్ల రెవెన్యూ కార్యాలయంలో తప్పల దిద్దుబాటుకు సిబ్బంది పరిశీలన

- చిన్న పొరపాటు... రైతులకు గ్రహపాటు
- వెబ్‌ల్యాండ్ ఆన్‌లైన్‌లో కనిపించని పహణీలు
- కదలని రెవెన్యూశాఖ
- అవస్థలు పడుతున్న అన్నదాత

కోరుట్ల: రెవెన్యూ రికార్డుల్లో ఉన్న చిన్నచిన్న పొరపాట్లతో రైతులు అగచాట్లు పడుతున్నారు. ఇలాంటి తప్పులను సరిదిద్దాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) నుంచి ఏటా ఉత్తర్వులు వస్తున్నా.. కిందిస్థాయిలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వీడడంలేదు. ఫలితంగా

- మిగతా 2లో▶

ఇదీ పొరపాట్ల లెక్క..

తప్పగా నమోదైన సర్వే నంబర్ల సంఖ్య:	11,047
సరిదిద్దినవి	4014
సరిదిద్దాల్సినవి:	7,033
పేర్లలో చిన్నపాటి తప్పలున్న పట్టాదార్లసంఖ్య	1,223
సరిదిద్దినవి	801
సరిదిద్దాల్సినవి	422
కబ్జా కాలమ్‌లో తప్ప నమోదైన పేర్ల సంఖ్య:	4474
సరిదిద్దినవి	28
సరిదిద్దాల్సినవి	4446

చెత్తసేకరణ ప్రైవేట్‌పరం

- కార్యాచరణ చేపట్టాలని కమిషనర్లకు ఆదేశం
- ఉత్తర్వులు జారీచేసిన పురపాలక శాఖ
- ఆందోళనలో కాంట్రాక్ట్ కార్మికులు

- వివరాలు 2లో

జగిత్యాల: బల్దియాల్లో ఇంటింటికీ చేపడుతున్న చెత్త సేకరణ ఇకనుంచి ప్రైవేట్‌పరం కానుంది. ప్రస్తుతం చెత్తసేకరణ ప్రక్రియ ఆశించినస్థాయిలో రావడంలేదనే ఉద్దేశంతో పురపాలకశాఖ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులోభాగంగా మున్సిపల్ కమిషనర్లకు రాష్ట్ర పురపాలకశాఖ సంచాలకులు టీకే.శ్రీదేవి ఉత్తర్వులు జారీచేశారు. ప్రైవేట్ వ్యక్తుల ద్వారా చెత్త సేకరణ అమలు చేసేందుకు కసరత్తు చేపట్టి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

ప్రమాదాల సింగరేణి!

మినీ FOCUS 7లో

జగిత్యాల | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

నాఫెడ్ ద్వారా పత్తి కొనుగోళ్లు చేపట్టండి

నాఫెడ్ ఎండీని కలిసిన మార్క్‌ఫెడ్ చైర్మన్ బాపురెడ్డి



వినతిపత్రం అందజేస్తున్న లోక బాపురెడ్డి

కథలాపూర్(వేములవాడ): రాష్ట్రంలోని పత్తిని నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని నాఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్ చడ్డాకు వినతిపత్రం ఇచ్చినట్లు మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని భారత ఆహార సంస్థ, నాఫెడ్ సంస్థల ఉన్నతాధికారులను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పత్తి పంటను అధికంగా సాగుచేశారని, సీసీఐ అధికంగా కొనుగోలు చేసే వీలులేదని తెలిపారు. నాఫెడ్ కూడా పత్తిని కొనుగోలు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని వివరించామన్నారు. 2016–17 సంవత్సరంలో నాఫెడ్ కందులు కొనుగోలు చేయడంతో రైతులకు మద్దతు ధర వచ్చిందని, అందుకు సహకరించిన సంస్థ ఎండీ సంజీవ్‌కుమార్ చడ్డాకు కృతజ్ఞతలు చెప్పామన్నారు. లాభసాటి వ్యవసాయం చేసే దిశగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులను ప్రోత్సహించేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా కృషి చేస్తున్నామని, అందుకు తెలంగాణ రాష్ట్రానికి నాఫెడ్ సహకరించాలని కోరామని మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తెలిపారు.

తప్పులు.. తిప్పలు

మొదటిపేజీ తరువాయి

పహణీలో ఉన్న చిన్నపాటి తప్పులకు రైతులు నష్టపోతున్నారు. ఈ పొరపాట్లతో ఆన్‌లైన్‌లో పహణీలు రాక రుణాలు తీసుకోవడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూక్రయవిక్రయాల సమయంలోనూ అవస్థలు తప్పడం లేదు.

లెక్కలోని రానివే...

రికార్డులను కంప్యూటరీకరించే క్రమంలో రెవెన్యూ సిబ్బంది చిన్నచిన్న పొరపాట్లకు తావిచ్చింది. వివరాలను కంప్యూటర్‌లో ఎంట్రీ చేసేటప్పుడు ఏ చిన్న పొరపాటు ఉన్నా ఆన్‌లైన్‌లో పహణీలు కనిపించవు. సాధారణంగా సర్వే నంబర్ల నమోదు చేసే సమయంలో ఫుల్‌స్టాప్, కామా, ఆబ్లిక్, హైఫన్ వంటి అక్షరాలతోపాటు సర్వే నంబర్లలోని విభాగాలను తెలిపే అంకెలు పొరపాటుగా పడినా భూములకు చెందిన పహణీలు ఆన్‌లైన్‌లో కనిపించవు. ఇలాంటి పొరపాట్లను సీసీఎల్ఏ అధికారులు 'స్పెషల్ కారెక్టర్స్'గా గుర్తించి వీటిని సరిదిద్ది రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏటా కిందిస్థాయి అధికారులకు వివరాలు పంపుతోంది. వీటిలో పొరపాటుగా నమోదైన సర్వే నంబర్లు, పట్టా.. కబ్జాకాలమ్‌లోని పేర్లలో అక్షరాల తలకట్టు, దీర్ఘాలు వంటి చిన్నతప్పులకు చెందిన వివరాలను పంపి రికార్డులను సరిదిద్దాలని కోరుతోంది. క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది మాత్రం ఇతర పనుల హడావుడిలో పడి ఈ దిద్దుబాటు చర్యలను పక్కనబెడుతోంది.

రైతులకు అగచాట్లు..

చిన్నపాటి పొరపాట్లతో రైతులు ఆన్‌లైన్‌లో పహణీలు కనిపించక అవస్థలు పడుతున్నారు. పంటల సాగుసీజన్‌లో పహణీ, 1బీ రికార్డు పత్రాలు తప్పనిసరి. వీటికోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లి ఆన్‌లైన్ పహణీ కాపీలు పొందడానికి యత్నిస్తున్న సమయంలో ఆన్‌లైన్ పత్రాలు రాక నిరాశకు గురవుతున్నారు. పొరపాట్లు సరిదిద్దాలని రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తే నెలల తరబడి జాప్యం జరుగుతోంది. ఫలితంగా రైతులు రుణాలు తీసుకోలేక పంటల సాగు కోసం అప్పుల పాలవుతున్నారు. కొన్నిచోట్ల వీఆర్‌వోలు, తహసీల్దార్లు ఈ చిన్నపాటి పొరపాట్లను సైతం తమకు అనుకూలంగా మార్చుకుని కాసుల సంపాదనకు బాటలు వేసుకుంటున్నారు. గత్యంతరం లేని రైతులు రెవెన్యూ సిబ్బంది..అధికారులు అడిగినంత ఇచ్చుకుని రికార్డులు సరిచేయించుకుంటున్నారు.

ఎట్టకేలకు కదిలారు..!

- జిల్లా కేంద్రంలో ఇసుక డంప్‌లను పరిశీలించిన అధికారులు
- వేబిల్లు చూపిస్తే తిరిగిచ్చేస్తాం: మైనింగ్ ఇన్‌స్పెక్టర్లు



ఇసుక కుప్పల వద్ద పంచనామా చేస్తున్న మైనింగ్ అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, జగిత్యాల: మైనింగ్ అధికారుల్లో ఎట్టకేలకు కదలిక వచ్చింది. జిల్లా నడిబొడ్డున పోలీసులు ఇసుక డంప్‌లు గుర్తించి ఆరు రోజులు గడుస్తున్నా ఇంతవరకు వాటిని స్వాధీనం చేసుకోకపోవడంపై ఈ నెల 21న 'సాక్షి'లో ఇసుక 'మాయ'ం అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన మైనింగ్ ఇన్‌స్పెక్టర్లు నిర్మల, ప్రవీణ్ మంగళవారం వాటిని పరిశీలించారు. తిప్పన్నపేట శివారు, హౌసింగ్‌బోర్డు కాలనీశివారు, విరాసాక్షి గార్డెన్ వెనకభాగంతో కలిపి మొత్తం పదకొండు ప్రాంతాల్లో పర్యటించారు. ఇసుక విలువలను అధికారులు లెక్కించారు. ఇసుక డంప్ నిర్వాహకులతో మాట్లాడి.. కార్యాలయానికి వచ్చి వేబిల్లు సమర్పించాలన్నారు. డంప్‌లకు సంబంధించిన ఆధారాలు లేకపోతే వాటిని సీజ్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని నిర్మలల తెలిపారు. వీరి వెంట మోతె వీఆర్వో శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి: ఎస్పీ



మొక్క నాటుతున్న ఎస్పీ అనంతశర్మ

రాయికల్(జగిత్యాల): పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని ఎస్పీ అనంతశర్మ అన్నారు. రాయికల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రామాజీపేటలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని, మొక్కలు పంపిణీచేస్తామని చెప్పారు. సమాజానికి భద్రత కల్పించడంతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం తమవంతుగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ఠాణాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటామని చెప్పారు. నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత పోలీసులపై ఉందన్నారు. సీఐ శ్రీనివాస్‌చౌదరి, ఎస్సై శివకృష్ణ, ఎంపీపీ పడాల పూర్ణిమ, ఎంపీడీవో శివాజీ, తహసీల్దార్ చంద్రప్రకాశ్, సర్పంచ్ వాసరి రవి, ఎంపీటీసీ బెజ్జంకి మోహన్, ఎఫ్ఆర్వో నరేందర్‌రావు పాల్గొన్నారు.

యువత పెడదారి పట్టొద్దు..

జగిత్యాలక్రైం: యువత పెడదారి పట్టవద్దని, ర్యాగింగ్ విషసంస్కృతికి దూరంగా ఉండాలని ఎస్పీ అనంతశర్మ అన్నారు. నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన 'ర్యాగింగ్ వద్దు... స్నేహం ముద్దు.. స్త్రీలకు రక్షణగా షీటీంలు, రోడ్డు సేఫ్టీ తప్పనిసరి' అనే వాల్‌పోస్టర్‌ను ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ ఓ జాడ్యంలా మారిందని, ప్రేమపేరుతో జరుగుతున్న వేధింపులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమాడి రాజారావు పాల్గొన్నారు.

చెత్తసేకరణ ప్రైవేట్‌పరం...

జగిత్యాల: జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా బల్దియాల్లో పనిచేస్తున్న కార్మికులు చెత్తసేకరణ చేపడుతున్నారు. ప్రస్తుతం ఆటోలు, ట్రాక్టర్లు, రిక్షాల ద్వారా ఇళ్లనుంచి చెత్త సేకరిస్తున్నారు. బల్దియా ఆధ్వర్యంలోనే డంపింగ్‌యార్డులో చేరవేస్తుంది. దీంతో వాహనాలకు ఇంధనం, రిక్షాలకు ఏమైనా మరమ్మతులు వస్తే పురపాలక శాఖనే భరిస్తుంది. దీంతో ఖర్చు అధికం అవుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని చెత్తసేకరణ ప్రైవేటు వ్యక్తులతో కొనసాగిస్తే డీజిల్, మరమ్మతుల భారం తప్పడంతోపాటు బల్దియాకు ఆదాయం చేకూరుతుందని అధికారులు ఆలోచిస్తున్నారు.

త్వరలో ప్రైవేటు కార్మికులకు అప్పగింత..

బల్దియా ఆధ్వర్యంలో చెత్త సేకరణకు ఆసక్తి కలిగిన కార్మికుల నుంచి దరఖాస్తులు పురపాలక శాఖ స్వీకరించనుంది. ఆటో లేదా ట్రాక్టర్ రెండు వాహనాలలో ఏది ఉన్నా వారికి ఈ బాధ్యతను అప్పగించనున్నారు. వాహనాలు లేని వారికి బ్యాంకుల ద్వారా బల్దియానే రుణం అందించేలా చర్యలు తీసుకుంటుంది. బ్యాంకు అధికారులతో మాట్లాడి పురపాలక శాఖ అధికారులే వాహనాలను ఇప్పించనున్నారు.

ఒక్కో కార్మికుడికి 600 ఇళ్లు..

పట్టణంలో 600 నుంచి 750 ఇళ్ల చొప్పున కేటాయిస్తూ చెత్తసేకరణకు సదరు వ్యక్తికి కేటాయిస్తుంది. ఆ కార్మికులు ఇంటి యజమాని నుంచి రూ.40 వసూలు చేసుకోవాల్సి ఉంటుంది. బల్దియా వారు ఎలాంటి జీతం, పారితోషికంగానీ ఇవ్వరు. బ్యాంక్ నుంచి రుణం తీసుకుంటే వచ్చిన దానిలోంచే డబ్బులు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

కార్మికులకే తొలి అవకాశం..

ప్రస్తుతం బల్దియాలో పనిచేస్తున్న కార్మికులకే తొలి అవకాశం ఇస్తామని, వారికి వాహనాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అటు ఆ పనిచేసుకుంటూ ఈ పని సైతం చేసుకోవచ్చని, సమయం వారే వెచ్చించుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. అనంతరమే ప్రైవేటు కార్మికులకు ఈ అవకాశం ఇస్తున్నట్లు బల్దియా అధికారులు పేర్కొంటున్నారు.

ఆందోళనలో బల్దియా కార్మికులు

చెత్తసేకరణ ప్రైవేటు కార్మికులకు అప్పగిస్తే తమ ఉద్యోగాలు ఎక్కడ పోతాయోనని బల్దియాలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులు ఆందోళన చెందుతున్నారు. చెత్తసేకరణను ప్రైవేటు కార్మికులకు అప్పగించడంతో ఇబ్బందులు ఎదురవుతాయని, తమకు పని ఉండదని, దీంతో తొలగిస్తారేనే భావన కార్మికుల్లో నెలకొంది.

కార్యాచరణ రూపొందిస్తున్నాం

–సంపత్‌కుమార్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్

ప్రైవేటు వ్యక్తుల ద్వారా చెత్త సేకరణకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. ముందుగా కమిటీ వేసి ఆ నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకుంటాం. కౌన్సిల్ ఆమోదం ముద్ర పడిన తర్వాత శ్రీకారం చుడతాం.

మండలానికో అధునాతన చేపల మార్కెట్

కలెక్టర్ శరత్



మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

జగిత్యాల అగ్రికల్చర్: మత్స్యకారులకు మార్కెటింగ్ ఇబ్బంది కాకుండా ఉండేందుకు ప్రతి మండలంలో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ శరత్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలో మత్స్యకార సంఘం సభ్యులకు 'చేప పిల్లల సరఫరా–పెంపకం'పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలోని 170 చెరువుల్లో చేప పిల్లలను పెంచితే.. ఈసారి 449 చెరువుల్లో వేయనున్నామని చెప్పారు. చిన్న చేపపిల్లలను వదిలారని, సరిగ్గా లెక్క చూడలేదని గతంలో ఆరోపణలు రావడంతో ఈసారి చెరువు కమిటీలు వేసినట్లు తెలిపారు. ఇందులో ఆ గ్రామ మత్స్యకార సంఘం 10మంది సభ్యులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు ఉండి చేపపిల్లల సరఫరాపై నిఘా పెడతారని చెప్పారు. జిల్లా కేంద్రంలో రూ.2 కోట్లతో హోల్‌సేల్ చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. చెరువుల్లో నీళ్ల లేక, వేసవి తాపాన్ని తట్టుకోలేక చెరువుల్లో చేపల్లో కొన్ని చనిపోయాయని, ఈసారి అలా కాకుండా చర్యలు చేపడతామని వివరించారు. ఏ చెరువులో చేపలు వేసిన ఆ చేపలను పట్టుకునే హక్కు ఆ గ్రామ మత్స్యకార సంఘాలకే ఉంటుందని చెప్పారు. గంగపుత్రుల సమస్య జీవో–6ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. జగిత్యాల ఆర్డీవో, మత్స్యశాఖ నోడల్ అధికారి నరేందర్ మాట్లాడుతూ చేపపిల్లల పంపిణీలో అక్రమాలు జరగకుండా మత్స్యకార సంఘాలే చూసుకోవాలని కోరారు. జిల్లా మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్‌సీడీసీ కింద రూ.27.66 కోట్లు జిల్లాకు కేటాయించిందన్నారు. ఆధునిక చేపల మార్కెట్లతోపాటు మత్స్యకార సంఘం సభ్యులకు 75 శాతం సబ్సిడీపై మోపెడ్‌లు, పిషపాండ్‌లు ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. చేపపిల్లల కాంట్రాక్టర్ శివయ్య, గంగపుత్ర సంఘం నాయకులు జుంబర్తి శంకర్, వేంపేట గంగాధర్, లక్ష్మన్, ఇప్పపల్లి లచ్చన్న పాల్గొన్నారు.

పరిహారంపై కుదిరిన ఒప్పందం..

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): వరదకాలువ వద్ద చేపట్టే పంప్‌హౌస్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించేందుకు కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే కె.విద్యాసాగర్‌రావు చొరవతో ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం నుంచి వరదకాలువ ద్వారా పోచంపాడ్ ప్రాజెక్టుకు రివర్స్‌గా నీళ్లతరలించేందుకు మండలంలోని రాజేశ్వర్‌రావుపేట వద్ద పంప్‌హౌజ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. దీంతో 27మంది రైతులకు చెందిన 16.35 ఎకరాలు కోల్పోతుంది. ఎకరాకు రూ.18 లక్షలు చెల్లించాలని కోరుతూ నిర్వాసితులు కలెక్టర్, సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. ఈ నెల 8న పంప్‌హౌస్ నిర్మాణంలో కోల్పోతున్న భూములను మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ పరిశీలించారు. సోమవారం మెట్‌పల్లికి కలెక్టర్ శరత్ రాగా.. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు రాజేశ్వర్‌రావుపేట రైతులతో ఫోన్‌లో మాట్లాడి పరిహారం చెల్లించేందుకు ఒప్పందంచేశారు. ప్రభుత్వం నుంచి ఎకరాకు రూ.10లక్షలు, సంబంధిత కాంట్రాక్టర్ నుంచి రూ.3లక్షలు చెల్లించేందుకు నిర్ణయించడంతో రైతులు ఒప్పుకున్నారు. దీంతో అందుబాటులో ఉన్న కొంత మంది రైతులకు రూ.3లక్షల పరిహారం చెక్కులను సబ్‌కలెక్టర్ ముషారఫ్‌అలీ అందజేశారు. మిగతా రూ.10లక్షలు మంజూరుకాగానే అందజేస్తామని మెట్‌పల్లితహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి తెలిపారు.

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలి

రాయికల్(జగిత్యాల): పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్‌అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. రాయికల్‌లోని మంగళవారం మాట్లాడారు. జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో 40 శాతం పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించాలని, అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక విద్యాధికారి పోస్టును మంజూరు చేయాలని కోరారు. బోధన సిబ్బందితో జిల్లా విద్యాధికారి పోస్టును భర్తీ చేయాలన్నారు.ప్రస్తుతం అమలవుతున్న సీసీఈ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేశారు.

ఘరానా దొంగ అరెస్ట్

- తాళం వేసిఉన్న ఇళ్లే ఇతడి టార్గెట్
- 14చోరీల్లో నిందితుడు
- రూ. 4.51 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ



దొంగను అరెస్టు చూపుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి, ఏసీపీ తిరుపతి

కరీంనగర్‌క్రైం: ఇళ్లలో విలువైన వస్తువులు చోరీలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఘరాన దొంగను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ. 4.51 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. కమిషనరేట్ హెడ్‌క్వార్టర్‌లో సీపీ కమలాసన్‌రెడ్డి నిందితుడిని అరెస్టు చూపి వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని వెల్లుల గ్రామానికి చెందిన బోడాసు పోశాని, కోటయ్య ల కుమారుడు మహేశ్(24).మహేశ్ తండ్రికోటయ్య, పోశానికి హత్యచేసి 2007లో జైలుకు వెళ్లాడు. అప్పటి నుంచి మహేశ్ నిజామాబాద్ జిల్లా భీంగల్‌లోనిబంధువుల ఇంట్లో ఉండేవాడు. ఈ క్రమంలో ఒకరోజు వరుసకు సోదరుడు అయ్యే వ్యక్తి జేబుల్లోంచి మొదటి సారి వెయ్యి రూపాయలు చోరీ చేసి ఇంట్లోంచి పారిపోయాడు.

2016 నుంచి చోరీలు

అప్పటి నుంచి పలు ప్రాంతాల్లో లారీ క్లీనర్‌గా పని చేశాడు. తరువాత ఎవరూ పని ఇవ్వకపోవడంతో 2016 నుంచి చోరీలు చేయడం ప్రారంభించాడు. తాళం వేసిన ఇళ్లు టార్గెట్ చేసుకుని విలువైన వస్తువులు చోరీ చేసేవాడు. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. కరీంనగర్‌లో 7, జగిత్యాలలో 4, నిజామాబాద్‌లో 3 చోరీలు చేశాడు. అతని కదిలికలపై నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం ఉదయం చొప్పదండిలో అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.4.51 లక్షల విలువైన వస్తువులు, మూడు మోటార్‌సైకిళ్లు, రెండుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహేశ్‌ను మార్చడానికి జైలు అధికారులతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సీపీ తెలిపారు. మహేశ్‌ను చాకచక్యంగా పట్టుకున్న చొప్పదండి సీఐ రమేశ్, ఎస్సై చంద్రశేఖర్‌లకు సీపీ నగదు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, చొప్పదండి సీఐ రమేశ్, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లకు తాళంవేసి వెళితే సమాచారం ఇవ్వాలి

ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళితే ఇంటి యాజమానులు పోలీసులకు సమాచారం అందించాలని కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఇళ్లలో విలువైన వస్తువులు ఉంచి వేసి వెళ్లరాదని సూచించారు. తాళం వేసి రోజుల తరబడి ఇతర ప్రాంతాలకు వెళితే పోలీసులకు సమాచారం అందించినట్లయితే పెట్రోలింగ్ బృందాలు ప్రత్యేక నిఘా వేసి ఉంచుతారని పేర్కొన్నారు.

కరుడుగట్టిన నేరస్తులపై పీడీయాక్ట్

తరచు నేరాలకు పాల్పడే వారిపై ఇప్పటికే పలు పీడీ యాక్ట్ అమలు చేశామని మున్ముందు మరిన్ని అమలు చేస్తామని సీపీ తెలిపారు. పీడీ యాక్ట్ అమలు చేయడం వల్ల చోరీలు, దోపిడీలు నియంత్రణలోకి వచ్చాయని పేర్కొన్నారు. ఇళ్లు అద్దెకిచ్చే వారు పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు.

చడ్డర్ గ్యాంగ్ కోసం ప్రత్యేక బృందం

కరీంనగర్‌లో చడ్డర్లు అడ్డం పెట్టి చోరీలకు పాల్పడిన చడ్డర్ గ్యాంగ్‌కు సంబంధించిన సమాచారం సేకరించామని వారిని పట్టుకోవడానికి పోలీసు ప్రత్యేక బృందం బిహార్‌కు వెళ్లిందని సీపీ తెలిపారు. వీరిపై ఇప్పటికే అనేక రకాల సమాచారం సేకరించి ఉంచామని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

మీడియాపై కామెంట్ చేసిన వారు గుర్తింపు

కొద్ది రోజుల క్రితం విద్యార్థి సంఘాల ధర్నా చేసిన క్రమంలో అ ఫొటోలు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారని దీనికి కొందరు అసభ్యకరంగా పోస్టులు పెట్టారని దీనిపై వన్‌టౌన్‌లో కేసు నమోదు అయింది. మీడియాపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన ముగ్గురిలో ఒకరిని గుర్తించామని చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించామని త్వరలో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తామని తెలిపారు.

నేను సైతంనకు రూ.1.5 లక్షల విరాళం

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు సర్పంచ్ గంటల అనితరమణారెడ్డి, ఎంపీటీసీ కొమ్మిడి రాజేశ్వర్‌రాజేశం మంగళవారం కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డికి రూ. 1.5 లక్షల విరాళం చెక్కు ద్వారా అందజేశారు.

ప్రేమపేరుతో వేధించిన వ్యక్తిపై కేసు

జగిత్యాల క్రైం: జగిత్యాల మండలం ధరూర్‌కు చెందిన ఓ యువతిని ప్రేమపేరుతో వేధించిన మేదరి గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన యువతిని కొద్దికాలంగా ప్రేమపేరుతో వేధించడంతో పాటు తనను ప్రేమించకుంటే యువతి తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడు. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గణేశ్‌పై కేసు నమోదు చేశారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు

జగిత్యాలక్రైం: జగిత్యాల మండలం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల తిరుపతిరెడ్డి వద్ద అప్పు తీసుకున్న ఏనుగు లక్ష్మారెడ్డికి ఆరునెలల జైలుశిక్షతో పాటు రూ.1.75 లక్షల జరిమానా విధిస్తూ రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి సతీశ్‌కుమార్ మంగళవారం తీర్పు వెలువరించారు. కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల తిరుపతిరెడ్డి వద్ద ఏనుగు లక్ష్మారెడ్డి 2014లో రూ.1.20 లక్షలు అప్పు తీసుకొని ఆరునెలల తర్వాత రూ.1,33,500 మొత్తానికి చెల్లని చెక్కు ఇచ్చాడు. చెక్కు బ్యాంక్ ఖాతాలో వేయగా డబ్బులు లేకపోవడంతో బౌన్స్ అయింది.తిరుపతిరెడ్డి చెక్‌బౌన్స్ కేసు వేశారు. మంగళవారం కోర్టులో నేరం రుజువు కావడంతో లక్ష్మారెడ్డికి ఆరునెలల జైలుశిక్షతో పాటు రూ.1.75 లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

కొండచిలువ హతం



ధర్మపురి: మండలంలోని దోనూర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులు కొండ చిలువను చంపేశారు. గ్రామ శివారులోని పొలం గట్లపై వెళ్తుండగా మహిళా రైతులు గమనించి పరుగులు తీశారు. సమీపంలో ఉన్న రైతులు అక్కడకు చేరుకొని కొండచిలువను హతం చేశారు.

బైక్ దొంగతనం కేసులో నిందితులకు జైలు

హుజూరాబాద్‌రూరల్: బైక్ దొంగతనం కేసులో ముగ్గురు నిందితులకు నెలరోజుల పాటు జైలు శిక్ష విధించటంతో పాటు ఒక్కొక్కరికి రూ. 500ల జరిమానా విధిస్తూ మంగళవారం మున్సిఫ్ మెజిస్ట్రేట్ జి. రాధిక తీర్పును వెల్లడించారు. పాత కరీంనగర్ జిల్లా పరిధిలోని కమలాపూర్, గూడూరు గ్రామాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన పి. రవివర్మ, ఎండీ ముజాహిద్, పృథ్వీని కమలాపూర్ ఎస్ఐ గణేశ్ అరెస్టు చేసి చార్జీ షీట్ దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు.

రోడ్డు ప్రమాదంలో పాదచారి దుర్మరణం



సోమయ్య మృతదేహం

మెట్‌పల్లి : మండలంలోని ఆరపేట గ్రామంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్ల సోమయ్య (58) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... సిరిసిల్ల జిల్లా చీర్లవంచకు చెందిన సోమయ్య ఉపాధి నిమిత్తం నాలుగు నెలల క్రితం భార్య వరలక్ష్మీతో కలిసి ఆరపేటకు వచ్చాడు. మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన రోడ్డు దాటుతుండగా కోరుట్ల వైపు నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే సంఘటనలో మరో ద్విచక్ర వాహనాన్ని కూడా కారు ఢీ కొట్టగా, దానిపై ఉన్న కోరుట్లకు చెందిన చాంద్‌పాషా అనే వ్యక్తి గాయపడ్డాడు. ప్రమాద స్థలాన్ని ఎస్ఐ అశోక్ పరిశీలించి సోమయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

- ముగ్గురికి గాయాలు
- ఆస్పత్రికి తరలింపు

కోనరావుపేట(వేములవాడ): కోనరావుపేట మండలంలోని సుద్దాల, మంగళ్లపల్లి గ్రామాల్లో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. మంగళవారం ముగ్గురిపై దాడిచేసి గాయపరిచింది. కోనరావుపేట మండలం సుద్దాలకు చెందిన నీరటి లావణ్య మంగళవారం సాయంత్రం అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్లిన తన కూతురు వెన్నెల ను ఇంటికి తీసుకువస్తుండగా దారిలో పిచ్చికుక్క దాడి చేసింది. ఇదే మండలంలోని మంగళ్లపల్లి గ్రామానికి చెందిన బాదినేని లలిత చేను వద్ద పనులు చేస్తుండగా పిచ్చికుక్కదాడి చేసింది.వీరిని సిరిసిల్ల ప్రభుత్వ సుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

అప్పుల బాధతో యువ రైతు బలవన్మరణం



ప్రదీప్‌రెడ్డి మృతదేహం

హుజూరాబాద్‌రూరల్: విధి ఆ కుటుంబంపై పగబట్టింది.సాగు కోసం చేసిన అప్పు అతడికి మెడకు ఉరితాడైంది. చేసిన అప్పు వడ్డీలు రోజూరోజూకి పెరిగిపోతుండడంతో మనస్తాపం చెందిన ఆ యువరైతు ఉసురు తీసుకున్నాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం జూపాక గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తలపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సుంకరి ప్రదీప్‌రెడ్డి(38) అలియాస్ రూపురెడ్డి ప్రదీప్‌రెడ్డి తనకున్న ఐదెకరాలలో వరి సాగు చేస్తున్నాడు. పెట్టుబడులకు రూ. 10 లక్షలు అప్పు చేశాడు. వడ్డీలు రోజూరోజూకి పెరుగుతుండటంతో మనోవేదనకు గురయ్యాడు. తనభార్యాపిల్లల ఆలనపాలన అత్తమామలు చేసుకోవాలని సూసైడ్ నోట్ రాసి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి మామ సుంకరి ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా మృతుడి భార్య అనితకు మానసికంగా ఎదుగుదల లేదు. వీరికి ప్రత్యూష(8), ప్రనూష(11) కుమార్తెలు ఉన్నారు.కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఒంటరి జీవితం వద్దని..

- కిరోసిన్ పోసుకుని బాలిక బలవన్మరణం
- గతంలో అమ్మానాన్న మృతి
- చిన్ననాటి నుంచి హాస్టల్ చదువులు
- ఒంటరితనం భరించలేక అఘాయిత్యం



మరియ(ఫైల్)

కొడిమ్యాల(జగిత్యాల): చిన్నతనంలో దూరమైన అమ్మానాన్నలు.. బుద్ధి ఎరిగినప్పటి నుంచి హాస్టల్‌లోనే చదువులు. బిడ్డాఅనే పలుకరింపు లేదు. అప్యాయత అనురాగాలకు నోచుకోలేదు.ఫలితంగా మానసికంగా కుంగిపోయింది. ఒంటరి జీవితం వద్దనుకుంది. ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. చివరకు ఆ బాలిక తన అమ్మానాన్నల వద్దకు వెళ్లిపోయింది. ఈ విషాద ఘటన కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి వరలక్ష్మి, రాజయ్య దంపతుల కుమార్తె మరియ (17). మరియ తల్లి వరలక్ష్మి 13ఏళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్య చేసుకుంది. రాజయ్య నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.ఎరియకు తల్లి లేకపోవడంతో చిన్నతనం నుంచి ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుకుంటోంది. ప్రస్తుతం కథలాపూర్ మండలంలోని మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. నెలరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో తన అమ్మమ్మ అయిన రామంచ హన్మవ్వ తన స్వగ్రామమైన కొడిమ్యాలకు తీసుకొచ్చింది. అనారోగ్యబాధ, ఒంటరితనాన్ని భరించలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. అరుపులు విన్న చుట్టుపక్కలవారు వచ్చేసరికి మృతిచెందింది. సమాచారం అందుకున్న ఎస్సై పబ్బా కిరణ్‌కుమార్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతురాలి అమ్మమ్మ హన్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

అల్లునూర్ చెరువులో చేపల మృత్యువాత

- లక్షల రూపాయల నష్టం
- ఆందోళనలో మత్స్యకారులు



మృతిచెందిన చేపలు

అల్లునూర్(మానకొండూర్): తిమ్మాపూర్ మండలం అల్లునూర్ గ్రామంలోని మామిడి కుంట చెరువులో రెండు రోజులుగా చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు తెలిపారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాలు మామిడి చెరువులో చేపలు పెంచుతూ జీవనోపాధి పొందుతున్నాయి. గతేడాది రూ.5 లక్షల విలువైన చేపపిల్లలు చెరువులో పోశారు. ప్రస్తుతం అవి కిలో నుంచి రెండు కిలలో బరువు పెరిగాయి. ఈ క్రమంలో రెండు రోజులుగా అనూహ్యంగా చేపలు మృతి చెందుతున్నాయి. ఏ కారణం లేకుండా రెండు రోజుల్లో సుమారు టన్ను చేపలు మృత్యువాతపడ్డాయని మత్స్యకారులు తెలిపారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేపలు ఇలాగే మృత్యువాత పడితే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చేపల మృతికి కారణం తెలుసుకుని మిగిలిన చేపలైనా మృతిచెందకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే..

మామిడి చెరువులో చేపలు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం చెరువును పరిశీలించారు. మృతికి కారణాలు తెలుసుకుని వెంటనే సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఇప్పటి వరకు మృతిచెందిన చేపలకు తమకు పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యేను కోరారు. నష్టపోయిన మత్స్యకారులను ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్యా
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీగాతగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో మంగళ వారం భక్తుల రద్దీ అంతంత మాత్రంగా సాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	06	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	48	750
నందీశ్వర సాధారణ	46	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారాణ	10	350
లక్ష్మీగణపతి	48	250
పార్వతీపురం	43	200
శివపురం	47	150
శంకరపురం	59	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



Padi-Panta

వరిలో నీటి యాజమాన్య
పద్ధతులు



డాక్టర్ శ్రీధర్

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లాలో లభ్యమయ్యే నీటిలో 95శాతం వ్యవసాయ రంగానికే వినియోగిస్తున్నారు. ఇందులో 65శాతం నీటిని వరిసాగుకే ఉపయోగిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగకమానదు. ఇందులో 40 శాతం నీటిని మాత్రమే సక్రమంగా ఉపయోగిస్తుండగా.. మరో 25 శాతం వృథా అవుతుండటం ఆందోళనను కలిగిస్తోంది. ఈనేపథ్యంలో వరిసాగులో నీటి వినియోగంపై పెద్దపల్లి జిల్లా కూనారాం వ్యవసాయ పరిశోధనస్థానం వరి శాస్త్రవేత్త శ్రీధర్ సిద్ది పలు విషయాలు వివరించారు.

వరిలో నీటి వినియోగం ఎక్కువ..

వరిలో నీటి వినియోగం రోజుకు సుమారు 6–10 మి.మీ ఉంటుంది. ఒక కిలో బియ్యం ఉత్పత్తికి 4000–5000 లీటర్ల నీరు అవసరం కాగా.. దేశంలో 15వేల లీటర్లు వాడుతున్నారని పరిశోధనలో తేలింది. వరికి నీటి వాడకం మిగతా ఆహారధాన్యాల పంటలతో పోల్చితే 3–4 రెట్లు ఎక్కువగా వాడుతున్నారు. రానున్న కాలంలో వ్యవసాయరంగానికి ఇప్పుడు అందుతున్న సాగునీటి లభ్యతతో పోల్చితే 15శాతం తగ్గుతుంది. అధిక నీటిని తీసుకునే వరిసాగులో ఇప్పటినుండే రైతులు అప్రమత్తమై యాజమాన్యపద్ధతులు పాటించాల్సిన అవసరముంది.

వివిధ దశల్లో నీటి అవసరం

వరికి వివిధ దశల్లో నీటి అవసరం 1250 మి.మీ ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. నారుమడికి 50 మి.మీ, వరి పెరుగుదలకు 600 మి.మీ, వృథాగా భూమిలో ఇంకే నీరు 400 మి.మీ ఉంటుందని అంచనా. తేలిక నేలల్లో వరి పండించాల్సి వచ్చినప్పుడు చెరువులో మట్టిని తొలి, అనంతరం పచ్చి రొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు వేసి బాగా దున్ని చదును చేస్తే ఇంకే నీటిని 25 శాతం వరకు తగ్గించవచ్చు. నేలను ఒక అడుగులోతు నీటితో తడిపితే ఇసుకనేలల్లో అంగుళం నీరు, గరపనేలల్లో ఒకటిన్నర అంగుళం, బంక నేలల్లో రెండుఅంగుళాల నీరునిల్వ ఉంటుంది. ఇలా భూమిలో ఉన్న నీరు మొక్కకు ఉపయోగపడుతుంది.

వివిధ దశలో నీటి వినియోగం

వరిలో నాటు వేసేప్పుడు ఎక్కువ నీరు ఉంచకుండా, పల్చటి నీటి పొర ఉంచి మొక్కలను నాటాలి. దీంతో మొక్కలు సరైన లోతులో నాటేందుకు వీలుంటుంది. నాటు వేసిన తర్వాత 5రోజుల వరకు 5 సెం.మీ లోతు నీరుండాలి. పిలకలు పెరిగే దశలో అంటే ఆరో రోజు నుంచి 40–50రోజుల వరకు మడిలో 2 సెం.మీ లోతు మించకుండా నీరుండాలి. పిలకలు తొడిగే సమయంలో నీరు ఎక్కువగా ఉంటే పిలకల అంకురాలు నీటిలో మునిగిపోవడంతో పిలకల సంఖ్య తగ్గి దిగుబడి తగ్గుతుంది. ఈ దశలోనే పంట ఎత్తు పెరుగుతుంది. ఈ దశలో పంట నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి. లేదంటే దిగుబడి 30 శాతం తగ్గిపోతుంది. వరిలో అంకురం దశ, చిరుపొట్ట దశ, పూత దశలు ప్రధానమైనవి. ఈ దశలకు వరి పంట చేరే సరికి నీటి అవసరం బాగా పెరుగుతుంది. ఈ దశల్లో పంటకు 5 సెం.మీ కంటే తక్కువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ దశల్లో పంట నీటి ఎద్దడికి గురైతే దిగుబడి 50–60 శాతం పడిపోతుంది. పూత పూర్తయిన 21 రోజుల తర్వాత పొలంలో నీటిని క్రమంగా తగ్గించాలి. దీంతో పంటంతా ఒకేసారి పక్వానికి వచ్చి ఒకేసారి కోతకు వస్తుంది.



ఇలా వరిపొలంలో నీరుండాలి

సాగునీటి వినియోగాన్ని ఇలా పెంచవచ్చు..

వరి పంటకు పైపాటుగా నత్రజని ఎరువులు వేసేటప్పుడు నీరు తీసి బురద పదునులో వేసి 24గంటల్లో నీటి తడి పెట్టాలి. రసాయన మందులు మొక్కకు సరిగ్గా అందుతాయి. ఎక్కువనీరు పెట్టి విలువైన మందులు పొలంలో చల్లితే నీళ్ల ద్వారా మందుసైతం పక్క పొలంలోకి కొట్టుకుపోయే అవకాశముంది. కలుపు మందులు లేదా క్రిమిసంహారక గుళికలు వేసేటప్పుడు పొలంలో 2–3 సెం.మీ లోతున నీరుండేటట్లు చూడాలి. ఈనీరు భూమిలో పూర్తిగా ఇంకేవరకు మళ్లీ నీరు పెట్టవద్దు. దోమపోటు ఎక్కువగా ఆశించే ప్రాంతాల్లో పిలకలు వేసే దశలో నీరు పెట్టకుండా పంటను అడపదడపా ఆరబెట్టాలి. మెరుగైన సేద్య పద్ధతుల ద్వారా వరిలో సాగునీటిని 15–30 శాతం వరకు ఆదా చేయవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

రెవెన్యూ విభజన ఎప్పుడో?



బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లిలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి చెట్టుతీగలతో పూర్తిగా అల్లుకుపోయింది. దీంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వైరు తీగలు కన్పించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్ల తీగలు తొలగించాలి. లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

– సురేశ్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

రాయికల్: రెవెన్యూ విభజన జరగకపోవడంతో రైతులు, గ్రామపంచాయతీలకు ఆదాయం కొరవడుతోంది. పేరుకే పంచాయతీలుగా ఉన్నా గతంలో రెవెన్యూ గ్రామాలపైనే ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాలకు సినరేజీ నిధులు రాకపోవడంతోపాటు ప్రత్యేక రెవెన్యూ సేవలు అందడం లేదు. గ్రామాల మధ్య చెరువులు, వాగుల పంపకంలో గొడవలు తలెత్తుతున్నాయి. గ్రామపంచాయతీగా ఏర్పడి ఏళ్లు గడిచినా రెవెన్యూ విభజన కాలేదు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో పనులు జరగడం లేదు. మండలంలో 27 గ్రామ పంచాయతీలతోపాటు 12 అనుబంధ గ్రామాలున్నాయి. రెవెన్యూ గ్రామాలు 20 మాత్రమే ఉన్నాయి. గతంలో పంచాయతీలుగా ఏర్పడిన జగన్నాథపూర్, రామారావుపల్లి, చెర్లకొండాపూర్, కొత్తపేట, రాజనగర్, సింగరావుపేట, అయోధ్య గ్రామాల్లో 30 ఏళ్లుగా రెవెన్యూ విభజన చేపట్టడం లేదు. ఆయాగ్రామాల రైతులు, గ్రామస్తులు ఇబ్బందులుపడుతున్నారు. రెవెన్యూతోపాటు గ్రామాల్లో వనరుల పంపకం నిలిచిపోయింది. పేరుకే పంచాయతీలుగా మారుతున్నాయి. ఇతర పనులకు గతంలోని గ్రామాలపైనే ఆధారపడాల్సి వస్తోంది. అల్లీపూర్ రెవెన్యూ పరిధిలో అయోధ్య, సింగరావుపేట, మూటపల్లి రెవెన్యూ పరిధిలో కొత్తపేట, బోర్నపల్లి పరిధిలో జగన్నాథపూర్, ఇటిక్యాల పరిధిలో రామారావుపల్లి, ఆలూరు పరిధిలో రాజనగర్, రాయికల్‌పరిధిలో చెర్లకొండాపూర్ గ్రామాలు ఉండటంతో ఆయా గ్రామాలు రెవెన్యూపరంగా భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల ఆదాయ రెవెన్యూ ఆయా గ్రామాలకు వెళ్తోంది. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయాగ్రామాల ప్రజలు వాపోతున్నారు.

రెవెన్యూ విభజన వెంటనే చేపట్టాలి

గ్రామపంచాయతీగా ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూపరంగా విభజన కాలేదు. దీంతో రెండింటి మధ్య విభజన చేయడం లేదు. పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు.



సింగరావుపేట పంచాయతీ కార్యాలయం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



రెవెన్యూ విభజనపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. నివేదికలు అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ విషయం పలుమార్లు మండల సర్వసభ్యసమావేశంలో చర్చకు వచ్చింది.

– చంద్రప్రకాశ్, తహసీల్దార్

న్యూస్ బాక్స్

రెవెన్యూ అధికారుల సర్వే

బీర్‌పూర్: రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా మండలంలోని రేకులపల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించారు. వారు రైతుల పట్టాపాస్‌బుక్‌ల వివరాలను, పహణీలో,1బీ రికార్డులో పరిశీలించి తప్పులను సవరించారు. ఆర్‌ఐ ముఖ్తార్ అలీ, వీఆర్వో సంజీవ్ పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల క్షేత్ర ప్రదర్శన

బీర్‌పూర్: మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయాధికారులు, రైతులతో కలిసి పలు పంటలను పరిశీలించారు. గ్రామానికి చెందిన ఓ రైతు వేసిన పత్తి పంటను పరిశీలించగా, ఆకులు రాలిపోతూ చెట్టు ఎండిపోవడంతో, వడల తెగుళ్ల సోకినట్లు వ్యవసాయాధికారులు గుర్తించారు. దీని నివారణకు ఎకరానికి 600 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ పౌడర్‌ను నీటితో కలిపి పిచికారి చేయాలని రైతుకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు యాస్మిన్, సందీప్, రైతులు గర్షకుర్తి రమేశ్ తదితరులు ఉన్నారు.

శ్మశాన వాటికకు భూమిపూజ

రాయికల్: మండలంలోని అయోధ్య గ్రామంలో శ్మశాన వాటికకు మంగళవారం ఎంపీపీ పడాల పూర్ణిమ భూమిపూజ చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివాజీ, ఎంపీటీసీ సిరిపురం లక్ష్మి, సర్పంచ్ ఎద్దుల శారద పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మేడిపెల్లి(వేములవాడ): జిల్లాలో పని చేస్తున్న పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. మేడిపెల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8695 గ్రామాల్లో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇంతవరకు వేతనాలు పెంచలేదన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.15వేలు, ఇతర సిబ్బందికి రూ.10వేల500లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షుడు దర్శనాల గంగారాం, ప్రధాన కార్యదర్శి తోగిటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

రాయికల్: సీఎం కేసీఆర్ చిత్రపటానికి రాయికల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. చైర్‌పర్సన్ ఎనగందుల ఉదయశ్రీ మాట్లాడుతూ రైతు బాంధవుడు కేసీఆర్‌కు అవార్డు ఆనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కుంట గంగారెడ్డి, మల్యాల జలపతిరెడ్డి, కాయితి సంజీవ్, ఒరుగంటి మోహన్‌రావు, మోత్కూరి చిన్నకిష్టాగౌడ్, వెంకటేశం, ఎద్దుల జీవన్, అనంతుల మల్లేశం, తిప్పిరెడ్డి నర్సారెడ్డి పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్, డైరెక్టర్లు

మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

జగిత్యాల: మొక్కలు నాటి సంరక్షించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని 37వ వార్డులో మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతోపాటు పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అల్లాల సరిత, కొర్ధ శ్రీను, హరికృష్ణారావు, భగవంతరావు, వెంకటరావు, ప్రభాకర్‌రావు, రవీందర్, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. అనంతరం 9వ వార్డులో మొక్కలు నాటారు. కౌన్సిలర్ దేవేందర్‌నాయక్, రోటరి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, దావ సురేశ్ పాల్గొన్నారు.

మేడిపెల్లి(వేములవాడ): మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల31వరకు హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని



మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో హరికిషన్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో హరితహారంపై సమీక్ష సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ అన్నిశాఖల సహకారంతో హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేసి జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, హరితహారం దత్తత అధికారులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మండల పరిషత్ వైపు తారురోడ్డు నిర్మించాలి



రాయికల్ మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో మట్టిరోడ్డు ఉండడంతో వర్షానికి బురదమయం అవుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంది. అధికారులు స్పందించి తారురోడ్డు వేయించాలి.

– సింధూజ ఎంపీటీసీ

శనివారం పూట బస్సు రూట్లను మళ్లించాలి

రాయికల్ మండలకేంద్రంలో ప్రతీ శనివారం నిర్వహించే వారసంతకు పాత బస్టాండ్ నుంచి ఇటిక్యాల రోడ్డు వరకు జరిగే వారసంతతో అటుగా వచ్చే బస్సులను శివాజీ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు వెళ్లేలా అధికారులు దారి మళ్లించాలి. ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి.



– ముజాహిద్‌పాషా, రాయికల్

నవోదయలో ముగిసిన క్లస్టర్ క్రీడలు



నవోదయలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

చొప్పదండి: జవహర్ నవోదయ విద్యాలయంలో జరుగుతున్న తెలంగాణస్థాయి క్లస్టర్ క్రీడోత్సవాలు మంగళవారం ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, చెస్, యోగా తదితర అంశాల్లో జరిగిన క్రీడల్లో తొమ్మిది నవోదయ విద్యాలయాలకు చెందిన 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 169 మంది విద్యార్థులు ఈనెల 26 నుంచి మూడు రోజులపాటు గుంటూరు, నిజామాబాద్, హవేరిలో జరిగే రీజనల్ మీట్‌కు హాజరుకానున్నారు. గుంటూరులో జరిగే కబడ్డి పోటీలకు 54 మంది, నిజామాబాద్‌లో జరిగే ఖోఖో పోటీలకు 66 మంది, కర్ణాటకలోని హవేరిలో జరిగే యోగా, చెస్ పోటీలకు 48 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.

రసాభాసగా గంగపుత్రుల సభ



సభలో ఆందోళన చేస్తున్న గంగపుత్రులు



రాస్తారోకో చేస్తున్న గంగపుత్రులు

- జీవో6ను రద్దు చేయాలని రాస్తారోకో
- చేప పిల్లల పెంపకంపై అవగాహన సదస్సులో ఘటన
- మత్స్యకార సంఘం అధ్యక్షుడు పోలు లక్ష్మణ్‌కు పరాభవం

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లాకేంద్రంలోని రెడ్డి సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన చేపపిల్లల పెంపకంపై అవగాహన సదస్సు గందరగోళంగా మారింది. 600 మంది మత్స్యకారులు సదస్సుకు హాజరయ్యారు. ముఖ్యఅతిథులు చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ శరత్ రాకకుముందే నిరసనలు మొదలయ్యాయి. మత్స్యకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోలు లక్ష్మణ్ రాగానే.. ఆందోళన మరింత పెరిగింది. మత్స్యకారసంఘాల్లో ముదిరాజ్‌లను చేర్చుకుని, గంగపుత్రులకు అన్యాయం చేస్తున్నారని, ఇందుకోసం తీసుకవచ్చిన జీవో 6ను రద్దు చేయాలని, ముదిరాజ్‌లను మత్స్యకార సంఘంలో చేర్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న లక్ష్మణ్ సభ నుంచి వెళ్లిపోవాలని గంగపుత్రులు ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న సీఐ ప్రకాష్ తన సిబ్బందితో గంగపుత్రులను శాంతింపజేసేందుకు ప్రయత్నించినా వారు వినిపించుకోలేదు. ఆర్డీఓ నరేందర్ వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. గంగపుత్రులు ర్యాలీగా వెళ్లి కరీంనగర్–జగిత్యాల రోడ్డుపై బైఠాయించారు. ఫ్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సీఐ హెడ్‌క్వార్టర్ నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించడంతో గంగపుత్రులు రాస్తారోకో విరమించారు. పోలు లక్ష్మణ్ సమావేశం నుంచి బయటకు వస్తేనే.. తాము లోపలికి వస్తామని ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. ఈ విషయాన్ని లక్ష్మణ్‌కు డీఎస్పీ, సీఐ వివరించి సభ నుండి బయటకు పంపించారు. అనంతరం ఆర్డీవో చేపల పంపిణీకి సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. గంగపుత్రుల ఆందోళనతో ఈశ్వర్ గైర్హాజరుకాగా.. కలెక్టర్ శరత్ సభ ముగిసే సమయానికి చేరుకున్నారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్కంఠగా క్యారమ్స్ పోటీలు



క్యారమ్స్ ఆడుతున్న క్రీడాకారులు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ పీటీఎస్‌లో తెలంగాణ సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ చాంపియన్‌షిప్–2017 పోటీలు రెండోరోజు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. జ్యోతిక రిక్రియేషన్ క్లబ్‌లో రెండో రోజు మెన్స్ సింగిల్స్ రెండవ రౌండ్, మూడవ రౌండ్, మెన్స్ డబుల్స్ మొదటి రౌండ్, వెటరన్ సింగిల్స్ మొదటి రౌండ్ పోటీలు జరిగాయి.

మెన్స్ సింగిల్స్ రెండో రౌండ్ విజేతలు..

శంకర్‌పై ముత్తు, సుజీత్‌పై అనిల్, శశిధర్‌పై కళ్యాణ్, రహీంపై ఉదయ్‌కుమార్, వేణుగోపాల్‌పై మహేష్, గాంధీపై బి.శ్రీనివాస్, అబ్దుల్‌పై ఎస్.కే.మహ్మద్, మనోజ్(వరంగల్)పై మనోజ్(యైటింక్లయిన్‌కాలనీ), అనూప్‌కుమార్‌పై మల్లేష్, విజయ్‌పై వినోద్‌కుమార్, సాయికుమార్‌పై రజనీకాంత్, ముజీబ్‌పై జయప్రసాద్, రమేష్‌పై నరేష్, రియాజ్‌పై అంజి గెలిచారు.

మెన్స్ సింగిల్స్ మూడో రౌండ్..

విజయరావుపై రమేష్, అంజిపై రాజశేఖర్, సురేష్‌పై రాము, రంజాన్‌పై అహ్మద్, విక్టర్‌జార్జీపై నవీన్, ఆరిఫ్‌పై శేఖర్, సంతోష్‌కుమార్‌పై జయకుమార్, సృజన్‌పై మురళీకృష్ణ, కృష్ణయ్యపై విజయ్, రమేష్‌పై సూర్యప్రకాష్, సూరజ్‌పై ఉదయ్‌కుమార్, వెంకటస్వామిపై మల్లేష్, మహేష్‌పై జమీర్ అహ్మద్, శ్రీనివాసరెడ్డిపై మహేష్‌కుమార్, రాహుల్‌పై ముజఫర్, మనోజ్‌పై జాన్సన్, రజనీకాంత్‌పై నాయర్, లలిత్ స్వామిపై నరేష్, మహబూబ్‌ఖాన్‌పై మోహిజొద్దీన్, వినోద్‌కుమార్‌పై శ్రీనివాస్, జయప్రసాద్‌పై ఎస్.కే. మహ్మద్, రమేష్‌పై కృష్ణ గెలుపొందారు.

మెన్స్ డబుల్స్ మొదటి రౌండ్ విజేతలు..

రాజశేఖర్, శ్యాంలపై శ్యాం, రఫీక్, సాజిద్‌లు, అయిలయ్యపై జాఫర్, వసీంలు, శంకర్, సురేష్‌లపై నాయర్, రాములు, జాన్సన్, సలీంలపై నవీన్, స్వామి, జయన్, సాయిలపై జాఫర్, వసీంలు గెలుపొందారు.

వెటరన్ మొదటి రౌండ్ విజేతలు..

విష్ణుదేవరావుపై సత్యనారాయణ, షఫీయుద్దీన్‌పై స్వామి, హేమంత్‌కుమార్‌పై శ్రీనివాస్‌లు గెలుపొందినట్లు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు.

పండుగలకు పటిష్ట బందోబస్తు

కరీంనగర్ రేంజ్ డీఐజీ రవివర్మ

- పోలీస్ అధికారులతో సమావేశం




మాట్లాడుతున్న డీఐజీ రవివర్మ

కరీంనగర్‌క్రైం: గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కరీంనగర్ రేంజ్ డీఐజీ సి.రవివర్మ పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని దివంగత ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో కరీంనగర్, రామగుండం కమిషనర్లు, జగిత్యాల, సిరిసిల్ల జిల్లా పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. డీఐజీ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద పటిష్ట, బారికేడ్లు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని, ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు శాంతికమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. వివిధ మతాల ప్రార్థనాస్థలాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రిలోపే ముగిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్లర్లు సృష్టిస్తారనే అనుమానం ఉన్న వ్యక్తులు, రౌడీషీటర్లను బైండోవర్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటులో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఆధ్యాత్మిక, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో కరీంనగర్, రామగుండం కమిషనర్లు వీబీ కమలాసన్‌రెడ్డి, విక్రమ్‌జిత్ దుగ్గల్, జగిత్యాల, సిరిసిల్ల ఎస్పీలు అనంతశర్మ, విశ్వజిత్‌కంపాటి, పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు విజయేందర్‌రెడ్డి, జాన్‌వెస్లీ, ఏఎస్పీ సింధూశర్మ, ఏసీపీలు వి.తిరుపతి, జె.రామారావు, అశోక్‌కుమార్, ఎం.రవీందర్‌రెడ్డి, చిన్నయ్య, డీఎస్పీలు మల్లారెడ్డి, చంద్రశేఖర్ అవధాని, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ఐటీఐ ప్రవేశాలకు గడువు 28

శాతవాహనయూనివర్సిటీ : ఐటీఐ రెండో విడత ప్రవేశాలకు ఈనెల 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.సత్తయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి, శిక్షణ శాఖ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో మొదటివిడత ప్రవేశాల తర్వాత మిగిలిపోయిన ఖాళీలకు రెండోవిడత ఆన్‌లైన్ ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు కళాశాలలో నమోదు చేసుకునేందుకు 23వరకు గడువు పొడగిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

- భారీ ప్రమాదాలు
- తీవ్ర గాయాలు
- ఇతర ప్రమాదాలు
- మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❐ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❐ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❐ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❐ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❐ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❐ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❐ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❐ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాం సాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

పర్యవేక్షణలోనూ 'ఆదర్శం'.. • మోడల్ స్కూళ్లలో నిరంతర నిఘా..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడు స్కూళ్లలో సీసీ కెమెరాలు

సర్కార్ బడికి కార్పొరేట్ హంగులు

నిఘా నీడలో బడి





వీర్నపల్లి మోడల్ స్కూల్ భవనం

సర్కారు బడికి కార్పొరేట్ హంగులు దరి చేరాయి. ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించే మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం నిరంతరం నిఘాను ఏర్పాటు చేసింది. ఫలితంగా పర్యవేక్షణ.. భద్రత.. రేయింబవళ్లు మూడో కన్ను నిఘా ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏడు మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమార్పులకు శ్రీకారం చుట్టినట్లు అయింది. మోడల్ స్కూళ్లలో నిఘా నేత్రంపై కథనం..



స్కూల్‌లోని సీసీ కెమెరాల దృశ్యాలు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం నామాపూర్, బోయినపల్లి, ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌లో ఆదర్శ పాఠశాలలను 2013 జూన్ 23న ఏర్పాటు చేశారు. ఒక్కో స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు 'ఏ', 'బీ' సెక్షన్లతో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన సాగిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో 500 నుంచి 700 మంది విద్యార్థులున్నారు. వీరిపై నిరంతరం నిఘా ఉంచేందుకు ఆరు నెలల క్రితం ఒక్కో పాఠశాలలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందు కోసం రూ.50 వేలు వెచ్చించారు. ఉపాధ్యాయుల కదలికలు, పిల్లల ప్రవర్తన, విద్యాబోధనను నిరంతరం పర్యవేక్షించేందుకు అవకాశం ఏర్పడింది. నిఘా నీడలో పిల్లలు ఎంతో క్రమశిక్షణలో ఉండేందుకు వీలు కలిగింది. సీసీ కెమెరాలతో తరగతి గదితో పాటు స్కూల్ ఆవరణపైనా నిఘా ఉంటుంది. పక్షం రోజుల పాటు సీసీ కెమెరా ఫుటేజీ అందుబాటులో ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని చూసేందుకు అవకాశం ఉంది. జిల్లాలోని మోడల్ స్కూళ్ల భవనాలను రూ. 4 కోట్లు, హాస్టల్ భవనాన్ని రూ.1.40 కోట్లతో నిర్మించారు. భవనాల్లో మౌలిక వసతులు కల్పించారు. సీసీ కెమెరాలతో మోడల్ స్కూళ్లలో కార్పొరేట్ హంగులు కనిపిస్తున్నాయి.

నెరవేరుతున్న సదాశయం

ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుంది. ఇప్పటికిప్పుడు ఎన్ని బడిబాటలు పెట్టినా.. సమాజంలో సర్కారు బడిపై అదే బలమైన ముద్ర ఉంది. మోడల్ స్కూళ్లను ప్రారంభించడంతో పేద, మధ్యతరగతి వర్గాల్లో మళ్లీ సర్కారు చదువులపై క్రేజ్ పెరిగింది. మోడల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం బోధన ఉండడంతో ఆసక్తి పెరిగింది. ఈ విధానంతో సర్కారు సదాశయం నేరవేరుతోంది. మోడల్ స్కూళ్ల రాకతో పల్లెల్లోని సర్కారు బడిలో పిల్లలు కరువయ్యారు. అటు హాస్టల్ వసతి.. ఇటు అందమైన భవనం.. ఆంగ్ల మాధ్యమంలో బోధన... మెరుగైన ఫలితాలు రావడంతో మోడల్ స్కూళ్లపై ఆసక్తి పెరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరం నిఘాతో తల్లిదండ్రుల్లోనూ ఓ నమ్మకం కలుగుతోంది

అన్నింటా రాణిస్తున్నాం



మాది ఎల్లారెడ్డి పేట మండలం పదిర. నేను ఆరో తరగతి నుంచి వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో చదువుతున్నాను. మా నాన్న గీత కార్మికుడు. చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నాం. సీసీ కెమెరాలు రావడంతో క్రమశిక్షణ పెరిగింది.

– కోన అశ్రిత, పదిర

అల్లరి తగ్గింది



వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో విద్యాబోధన బాగుంది. మా నాన్న బీడీ కంపెనీ టేకేదార్. అమ్మ గృహిణి. సీసీ కెమెరాల ఏర్పాటుతో తరగతిగదిలో అల్లరి తగ్గింది. నేను ఏడో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నా. మంచి వాతావరణం ఉంది.

– వి.భానుప్రసాద్, గొల్లపల్లి

బహుముఖ ప్రయోజనాలు



మోడల్ స్కూల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుతో బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. నిరంతర పర్యవేక్షణకు అవకాశం ఏర్పడింది. తరగతి గదితో పాటు, స్కూల్ ఆవరణపై నిఘా ఉంటుంది. పిల్లల చదువులపైనా ఓ కన్నేసి ఉంచినట్లు అవుతుంది.

– ఎం.నారాయణగౌడ్, ప్రిన్సిపాల్

జ్యోతినగర్(రామగుండం): కరీంనగర్‌కు చెందిన రాజయ్య ఓ లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బెంగళూర్‌కు లోడ్‌తో లారీ తీసుకెళ్లాడు. అక్కడికి చేరుకునే లోపే ఇంటివద్ద తన తండ్రి మరణించాడని ఫోన్ వచ్చింది. కంగారు పడిన ఆయన ట్రాన్స్‌పోర్టు ఓనర్‌కు ఫోన్ చేసి తన తండ్రి చనిపోయాడని, వెనక్కి తిరిగి వస్తానని తెలిపాడు. లారీలోడ్ బెంగళూర్‌లో దింపి తిరిగి కరీంనగర్‌కు తీసుకువచ్చాకే విధుల్లోంచి దిగాలని యజమాని హుకూం జారీ చేశాడు. దిక్కు తోచని పరిస్థితుల్లో నాలుగు రోజుల తరువాత తన తండ్రి శవాన్ని చివరిచూపు చూసుకున్నాడు రాజయ్య.

ఇది ఒక్క రాజయ్య పరిస్థితే కాదు ప్రతి లారీ డ్రైవర్, క్లీనర్ నిత్యం అనుభవిస్తున్న వ్యథ. లారీనే వీరి ప్రపంచం. ఒక్కసారి స్టీరింగ్ పడితే కుటుంబం , ఇంటికష్టాలను మరిచి సరుకులను సురక్షితంగా గమ్యానికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్ల జీవనంపై ప్రత్యేక కథనం..



బతుక

లారీల్లోనే సగం జీవితం • ఆపద వస్తే ఆదుకునే వారు కరువు • పొట్టకూటికోస

సుదూర ప్రయాణం

సామగ్రి, సరుకులు తీసుకెళ్లే లారీలు, వ్యాన్లు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటాయి. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి సరుకులు తీసుకెళ్తుంటాయి. బొగ్గు, కూరగాయలు, కోళ్లు, ఇతర సామాన్లు రవాణా చేస్తుంటాయి. వీటిని ఆయా ప్రాంతాలకు చేరవేయడంలో డ్రైవర్లు, క్లీనర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరికి ప్రాంతాలను బట్టి నెలసరి వేతనం డ్రైవర్‌కు 12000, క్లీనర్‌కు 6నుంచి 9 వేల వరకు ఇస్తుంటారు. వీరు నిత్యం 300 నుంచి 400 కిలోమీటర్ల సుదూర ప్రయాణం చేస్తుంటారు. ఒక్కోసమయంలో అత్యవసర సరుకులు ఉంటే 24గంటల్లోనే సరుకులు అక్కడ దిగుమతి చేయాల్సి ఉంటుంది. సరుకులను బట్టి అత్యధికంగా చంద్రాపూర్, పూణే, మహారాష్ట్ర, తమిళనాడు, బెంగళూరు, బెంగాల్, కోల్‌కతాకు రవాణా చేస్తుంటారు.

పక్షం రోజులకు ఇంటివ

లారీడ్రైవర్లు, క్లీనర్లకు పక్షం రోజుల
డ్యూటీకి వెళ్లేప్పుడు భార్యపిల్లలు,
వెళ్తుంటారు. ఇంటినుంచి డ్యూటీకి
వంతపు చిరునవ్వుతో బయల్దేరుతా
పట్టగానే ఇంటిని మరిచిపోతారు.
తల్లిదండ్రులు ఎలా ఉన్నారో, భార్య
ఇబ్బందులకు గురి అవుతుందో అ
లారీల్లో లోడ్ చేసిన లక్షల విలువైన
చేర్చేవరకు తమ ఏకాగ్రతను కోల్పో
వాతనే ఇంటికి బయల్దేరి వెళ్తారు.
డ్రైవర్లు, క్లీనర్లు పక్షం రోజుల తరువ
కుంటారు.



కడసారి చూపులకు

దూర ప్రాంతాల
కెళ్లే డ్రైవర్లు పక్షం
ఇంటికి వెళ్లరు.
ఏం జరిగినా అ
ఉండరు. తమ
అనారోగానికి గు
బంధువులు, స్నే
ప్రమాదం సంభ
వారు ఎవరైనా
చూపులకు కూడ
కులు లైన్‌బండ్ల
సారి లారీ ఎక్కి
గానీ ఇంటికి చే
జీవితం వారిండి



...ు చక్ర

...ం కుటుంబాలకు దూరం • దుర్భర జీవనంలో లారీడ్రైవర్లు, క్లీనర్లు

...ుఖం

...డ్యూటీ ఉంటుంది. వీరు
...తల్లిదండ్రులను పలకరించి
...వెళ్లేప్పుడు ముఖంలో బల
...రు. డ్యూటీఎక్కి స్టీరింగ్
...ల్లలు ఏం చేస్తున్నారో,
...్య సరుకులు లేక ఎలాంటి
...వి ఏవి ఆలోచించరు.
... సామగ్రిని గమ్యస్థానానికి
...రు. లోడ్ దించిన తరు
...ైన్‌బండ్లు నడిపే లారీ
...ాత ఇంటికి చేరు

హోటల్ తిండే దిక్కు

సరుకులు తీసుకెళ్లే లారీ డ్రైవర్లు ఎక్కువగా హోటల్‌లోనే భోజనం చేస్తారు. సరుకులు గమ్యస్థానానికి చేర్చాలనే ఆత్రుతతో వీరు సమయానికి భోజనం చేయరు. ఎక్కడో ఒక్క చోట ఆగి భోజనం చేయడం వల్ల ఉప్పులేని కూరలు, కల్తీ నూనెలతో వండే వంటకాలను తిని అనారోగ్య భారిన పడుతున్నారు. మరికొంత మంది దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు హోటల్లో భోజనం చేసే వీలు లేక సరుకులు వెంట తీసుకెళ్తారు. ఎక్కడో ఒకచోట లారీలను పక్కకు నిలుపుకుని వంట చేసుకుని కడుపు నింపుకుంటారు.

అడుగడుగునా ఇబ్బందులే

దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు అడుగడుగునా ఇబ్బందులు, వ్యయ ప్రయాసాలు ఎదురవుతాయి. ఆర్టీఏ, పోలీసుల నుంచి నిరంతరం ఇబ్బందులు ఎదురవుతాయి. వాహనాలు తనిఖీ చేసే ఆర్టీఏ, పోలీసుల అధికారులు వీరిని వేధింపులకు గురి చేస్తారు. ముక్కుముఖం తెలియని ప్రాంతంలో అధికారులు లారీలను నిలిపివేస్తారు. బండి ధృవపత్రాలు, పర్మిట్, ఓవర్‌లోడు, చివరికి యూనిఫాం సాగుతో ఎంతోకొంత గుంజడానికి యత్నిస్తారు.ఇవ్వకుంటే కేసులు రాస్తారు. లేకుంటే లారీలను స్టేషన్లకు, కార్యాలయాలకు తరలించి రోజుల తరబడి అక్కడే నిలిపివేస్తారు. దిక్కుతోచనిస్థితిలో లారీ డ్రైవర్లు వేరే ప్రాంతంలో ఉన్న ఓనర్లుకు సమాచారం అందించి సొమ్ము తీసుకొచ్చే వరకు నిద్రాహారాలు మాని వేచి చూస్తారు.జేబులో చిల్లిగవ్వ లేక, రోడ్లపై జాగారం చేస్తుంటారు. అటవీ ప్రాంతాల్లో అయితే వీరి కష్టాలు వర్ణణాతీతంగా ఉంటాయి. రాత్రి సమయంలో అక్కడ లారీ చెడిపోతే బిక్కుబిక్కున కాలం వెల్లదీస్తుంటారు లారీ డ్రైవర్లు.

లారీనే మాకు అన్నీ..



ఇంటి నుంచి బయటకు వెళితే లారీనే మాకు అన్నీ. వాన వచ్చినా, ఎండ కొట్టినా మాకు సర్వస్వం మా వద్ద ఉన్న లారీనే. అన్నం వండుకోవడం, కూర చేసుకోవడం సరదాగా అందరం కలిసి ఒక చోట భుజించడం మాకు దినచర్యలో ఓ భాగం. మాకు ఆపదలు వస్తే పట్టించుకునే వారు తక్కువ శాతం మంది ఉంటున్నారు.

– రాజు, క్లీనర్, దేవాపూర్


పదిహేను రోజుల పాటు ప్రయాణం



ఇంటి నుంచి వాహనంపై డ్యూటీకి వస్తే పది రోజులకు పైగా బయటనే ఉంటాము. వాహనంలోనే గ్యాస్‌స్టవ్, వంట పాత్రలు అన్ని వెంట తీసుకు పోతాం. భోజనం సమయంకు గంట ముందు వసతి ఉన్న వద్ద వాహనం నిలిపి డ్రైవర్, హెల్పర్లము కలిసి వంట చేసుకుంటాం. హోటళ్లలో తింటే మాకు వచ్చే సగం ఆదాయం అటే పోతుంది.

– హమీద్, క్లీనర్, ఉత్తరప్రదేశ్

ప్రభుత్వం ఆదుకోవాలి



వాహనాలపై పని చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రమాదం జరిగితే మమ్మల్ని సరిగ్గా పట్టించు కోరు. మేము రోడ్డుపై నిబంధనల ప్రకారం వెళ్లినా చిన్న వాహనాల వారు వచ్చి లారీలనుఏ ఢీకొంటే పెద్ద వాహనం కాబట్టి మాపైనే కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణం అంటే మాకు ప్రాణ సంకటంగా మారింది.

– బాలకృష్ణ, డ్రైవర్, మందమర్రి

లాంగ్ జర్నీతో కుటుంబాలకు దూరం



లాంగ్ జర్నీతో కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నాము. భారీ యంత్రాలను తీసుకెళ్లాలంటే మేము ఇంటిని, ఇల్లాలును మరిచి లారీపైనే దృష్టి పెట్టి క్షేమంగా, సురక్షితంగా గమ్యానికి చేరుస్తాము. ఇంటి కష్టాలను మేము పట్టించుకోవడంలేదని భాధగా ఉంది. జీవించాలంటే కష్టపాలి కదా అనే విధంగా బతుకు వెళ్లదీస్తున్నాము.

– బాలకృష్ణన్, డ్రైవర్, తమిళనాడు

... దూరం

...కు సరుకులు తీసు
... రోజులకు గానీ
...దీంతో ఇంటి వద్ద
...ందుబాటులో
...భార్యాపిల్లలు
...రైనా, దగ్గరి
...హితులకు
...వించినా, దగ్గరి
...మరణించినా కడ
...ా నోచుకోని బతు
... డ్రైవర్లవి. ఒక్క
...తే పక్షం రోజులకు
...ని దుర్భవ
....

పండుగరోజు విధులే..

ఒక ప్రాంతం నుంచి మరొక రాష్ట్రానికి వెళ్లే కోళ్ల వాహనాలు, ఇతర వస్తువులు రవాణా చేసే డ్రైవర్లు పండుగ రోజుల్లో బిజీగా గడుపుతారు. పండుగ రోజు ఇంటి వద్ద ఉంటామంటే వారికి కుదరదు. యజమానులు సైతం దీనికి అంగీకరించరు. పండుగ రోజులను బేస్ చేసుకుని చేసే వ్యాపారస్తులకు తప్పని సరిగా గడువు లోపు సరుకులు అందించాల్సి ఉంటుంది. దీంతో ఏ పండుగ వచ్చినా డ్రైవర్లు, క్లీనర్లు విధుల్లో ఉండాల్సిన పరిస్థితే. పండుగ రోజు భార్యపిల్లలు, తల్లిదండ్రులతో సంతోషంగా పడపలేని దుస్థితి. వారితో కలిసి పండుగ భోజనం చేయలేని పరిస్థితి.

చచ్చినా దిక్కులేదు..

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా లారీ ప్రమాదాలు జరుగుతుంటాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఎక్కడో మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదంలో మరణిస్తాడు. అతడిని కనీసం తాకడానికి కూడా అక్కడ దిక్కుండరు. శవాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి ఎవరూ ఉండరు. వారి భార్యా పిల్లలకు చేయూతనివ్వడానికి యజమానులు ముందుకు రారు. దీంతో లారీ ప్రమాదంలో మృతి చెందిన చాలా మంది డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

సరదాగా నేర్చుకున్నదే.. జీవితమై..

సరదాకోసం నేర్చుకున్న డ్రైవింగ్ జీవితం అయ్యిందని పలువురు లారీ డ్రైవర్లు అంటున్నారు. లారీ డ్రైవింగ్ ఇప్పుడు జీవితం అయ్యిందని, వేరే పని చేయలేక పోతున్నామని అంటున్నారు. గంటల తరబడి లారీ నడిపితే వెన్ను ముక నొప్పి వస్తుందని, జ్వరాల బారిన పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.50 ఏళ్లు పైబడితే నిల్చోవడానికి కూడా ఓపిక లేకుండా పోతుందని, తమ ముందు తరాల వారు ఈ వృత్తి లోకి రావద్దని కోరుతున్నారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జతకట్టాయి

- ఉపాధిహామీని ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోంది
- కార్మికుల పొట్టగొట్టాలని చూస్తే సహించేది లేదు
- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి


అభివాదం చేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు


హాజరైన నాయకులు, కార్మికులు

కరీంనగర్ కార్పొరేషన్: కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో బీజేపీ, టీఆర్‌ఎస్ ప్రభుత్వాలు సిద్ధాంతాలు వేరైనా.. కార్మికుల పొట్టగొట్టేందుకు జతకట్టాయని, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు జి.సంజీవరెడ్డి అన్నారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ వర్కర్స్ యూనియన్, తెలంగాణ అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కళాభారతి ఆడిటోరియంలో ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు, సిబ్బంది, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉమ్మడి జిల్లా సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఏటా ఉపాధి కార్మికుల కోసం రూ.70 వేల కోట్లు విడుదల చేయాల్సిన కేంద్రం.. ఈ ఏడాది కేవలం రూ.50 వేలకోట్లు మాత్రమే విడుదల చేసి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతోందని తెలిపారు. 2006లో యూపీఏ ప్రభుత్వం ఉపాధిహామీకి చట్టం చేసి కార్మికులకు భద్రత కల్పిస్తే, ఎన్‌డీఏ ప్రభుత్వం దానికి తూట్లు పొడిచే ఆలోచన చేస్తోందన్నారు. ఉపాధి పథకాన్ని ఎత్తివేస్తే సహించేదిలేదని, కార్మికుల జీవితాలకు భరోసా కల్పించేందుకు పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విదానాలకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రత కోసం కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పోరాడాలని పిలుపునిచ్చారు. అవసరమైతే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబర్ సలీంపాషా మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్లను అర్హత, సీనియారిటీని బట్టి పంచాయతీ కార్యదర్శులుగా, వీఆర్‌వోలుగా నియమించాలని, కనీస వేతనం రూ.24వేలు చెల్లించాలని, ఇంక్రిమెంట్లు, పీఎఫ్, ఈఎస్‌ఐ ఇవ్వాలన్నారు. ఉద్యోగం చేస్తూ ఎవరైనా మరణిస్తే.. కారుణ్యనియామకాలకు అవకాశం ఇస్తూ, వారి కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీలకు 200 రోజులు పనికల్పిస్తూ రూ.300 కూలీ డబ్బులు చెల్లించాలని, డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వి.గణేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సభకు మాజీ ఎమ్మెల్యే అరవింద్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు శ్రీనివాస్‌యాదవ్, చంద్రశేఖర్, శ్రీధర్, పవన్, యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. బీడీ కార్మికులు, హమాలీ కార్మికులు, ఉపాధిహామీ కార్మికులు సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించారు.

అమ్మమ్మ ఇంటికెళ్తూ తప్పిపోయిన బాలిక

- పోలీసులకు అప్పగించిన ప్రయాణికులు
- బంధువుల వద్దకు చేర్చిన పోలీసులు


అక్షితను ఆమె సోదరుడికి అప్పగిస్తున్న ఎస్సై కృష్ణారెడ్డి

అల్గునూర్(మానకొండూర్): భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఏనుట్ల అక్షిత అదే మండలం ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. పాఠశాల హాస్టల్‌లోనే ఉంటోంది. మంగళవారం బెజ్జంకిలోని వారి అమ్మమ్మ ఇంటికి వెళ్లేందుకు ఉపాధ్యాయులకు చెప్పకుండా బయల్దేరింది. కరీంనగర్ వైపువెళ్తున్న ఆటోఎక్కింది. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ చేరుకునేసరికి ఆటోలోని ప్రయాణికులంతా దిగిపోయారు. బాలిక ఒక్కతే ఆటోలో ఉండడంతో డ్రైవర్ ఆరా తీశాడు. వివరాలు సరిగా చెప్పకపోవడంతో అనుమానంతో ఎల్‌ఎండీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించాడు. ఎస్సై కృష్ణారెడ్డి బాలికతో మాట్లాడగా.. జరిగిన విషయం చెప్పింది. దీంతో ఆయన బాలిక కుటుంబసభ్యులకు సమాచారం చేరవేశారు. వారు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న తర్వాత బాలికతోపాటు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి అక్షితను అప్పగించారు.

27 నుంచి తెలంగాణ ఉద్యాన మహోత్సవం


ఉద్యాన మహోత్సవ చిత్రం

జగిత్యాల అగ్రికల్చర్: ఈనెల 27 నుంచి 31 వరకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నెక్లస్‌రోడ్డులోగల పీపుల్స్‌ప్లాజాలో తెలంగాణ ఉద్యాన మహోత్సవం మేళా నిర్వహిస్తున్నారు. ఈ మేళా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది. ఆధునిక యంత్రాలు, నూతన పూల, మొక్కలు వంటి స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఉద్యానశాఖకు సంబంధించిన అన్ని స్టాళ్లను ఉంచనున్నారు. రాష్ట్రం వచ్చిన తొలినాళ్లలో హార్టికల్చర్ షో నిర్వహించగా.. ఈసారి తెలంగాణ ఉద్యాన మహోత్సవం పేరిట మేళాను ఏర్పాటుచేస్తున్నారు. మేళాకు జగిత్యాల జిల్లా నుంచి 100 మంది రైతులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మేళాకు ఎంపిక చేసిన రైతులేగాకుండా ఆసక్తి ఉన్నవారూ వెళ్లొచ్చు.

'మధ్యాహ్న' నిర్వాహకులకు షోకాజ్

కోరుట్లరూరల్: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మిడ్‌డేమీల్స్ నిర్వాహకులకు ఎంపీడీవో సంతోష్ కుమార్ షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఆయన పాఠశాలలోని పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందజేయకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందజేయాలని, నిబంధనలు పాటించని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరిమళించిన మానవత్వం

ప్రకాశ్ కుటుంబానికి విరాళాల వెల్లువ


రూ.20వేలు ఆర్థిక సాయం చేస్తున్న మార్త నవీన్

కోరుట్ల: స్వైన్‌ఫ్లూతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోరుట్ల వాసి ఎక్కల్‌దేవి ప్రకాశ్ బాధపడుతున్న విషయాన్ని 'సాక్షి' వెలుగులోకి తెచ్చిన క్రమంలో ఆయనకు సాయంగా చాలామంది దాతలు ముందుకువస్తున్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్వర్యంలో మార్త నవీన్ ఆస్ట్రేలియాలోని తన ఫ్రెండ్స్ సహకారంతో రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. అవధూత శ్రీధర్ అనేవ్యాపారి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ప్రసాద్ సెలక్షన్స్ సిబ్బంది రూ.9వేలు ఆర్థిక సాయం అందించారు. అయిలాపూర్‌కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అంజయ్య రూ.5వేలు చేశారు. పద్మశాలీ ప్రొఫెషనల్స్, అఫీషియల్స్ అధ్వర్యంలో ప్రతినిధులు రుద్ర సుధాకర్, వేముల లక్ష్మీపతి, మార్గం రాజేంద్రప్రసాద్, అందె శివప్రసాద్ రూ.5,500 సాయం అందించారు.

వాణిజ్య పన్నుల శాఖ అధికారుల హోదాలో మార్పులు

మహ్మద్ ముజాహిద్ హుస్సేన్


సమావేశంలో మాట్లాడుతున్న ముజాహిద్ హుస్సేన్

హుజూరాబాద్‌రూరల్: వాణిజ్య పన్నుల శాఖ అధికారుల హోదాల్లో మార్పులు చోటుచేసుకున్నట్లు టీసీటీ ఎన్‌జీవోఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం జీఎస్టీ కార్యాలయంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి జీఎస్టీ బిల్లును అమలుచేస్తూ.. వస్తు, సేవల పన్ను చట్టాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వాణిజ్య పన్నుల శాఖ అధికారుల మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సోమేశ్‌కుమార్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్, వాణిజ్య పన్నుల శాఖ రీ–ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రస్తుత హోదా	కొత్త హోదా
అడిషనల్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్	స్పెషల్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్
అడిషనల్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్	అడిషనల్ కమిషనర్ గ్రేడ్–1
జాయింట్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్	అడిషనల్ కమిషనర్ ఆఫ్ స్టేట్‌టాక్స్
డెప్యూటీ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్	జాయింట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్	డెప్యూటీ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్
కమర్షియల్ టాక్స్ ఆఫీసర్	అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్
డెప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్	స్టేట్ టాక్స్ ఆఫీసర్
అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్	డెప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్

విద్యుత్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్తా చాటాలి


- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

అల్గునూర్(మానకొండూర్): విద్యుత్‌శాఖ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ–327 సంఘం సత్తా చాటాలని ఆ యూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి యూనియన్ నాయకులకు సూచించారు. మంగళవారం కరీంనగర్‌కు వెళ్తున్న ఆయన తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీలోని ఎస్సారెస్పీ అతిథి గృహంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో నాయకులు ఆయనను కలిశారు. త్వరలో జరుగనున్న విద్యుత్ గుర్తింపు సంఘం ఎన్నికలు, యూనియన్ చేపట్టే కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికను సంజీవరెడ్డికి వివరించారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌కోలో ఉద్యోగులందరూ పర్మినెంట్ అయ్యేందుకు ప్రభుత్వానికి తగు సూచనలు అందించామన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 1104 యూనియన్ నాయకులు ఐఎన్‌టీయూసీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వారి మాటలు పట్టించుకోవద్దని ఉద్యోగులకు సూచించారు. రెగ్యురల్ అయ్యే ఉద్యోగులకు కొత్త పెన్షన్ కాకుండా పాత పెన్షన్ వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం విద్యుత్ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీధర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రంగు ప్రభాకర్, ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, శ్రీనివాస్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

మల్యాల(చొప్పదండి): పొరుగింటివారు నిందారోపణలు చేయడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్యాల మండలకేంద్రంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన గడ్డం నర్సింగ్ కుమారుడు జలంధర్‌రెడ్డికి పొరుగిల్లయిన మల్లేశ్ కుటుంబంతో కొన్నాళ్లుగా మాటలు లేవు. మల్లేశ్ కుటుంబసభ్యులు జలంధర్‌రెడ్డిపై నింద మోపారు. దీంతో నాలుగురోజులక్రితం మల్లేశంపై జలంధర్‌రెడ్డి దాడి చేశాడు. ఈ ఘటన స్టేషన్ వరకూ వెళ్లింది. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ చేసుకుంటామని ఇరువర్గాలను పంపించారు. ఇంటికొచ్చిన మల్లేశం, అతడి కుటుంబ సభ్యులు మరోసారి అదే నిందమోపారు. దీంతో మనస్తాపానికి గురైన జలంధర్‌రెడ్డి తమ గేదెల కొట్టంలో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి





జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30
లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
దర్శకుడు: నటరాజ్(జగిత్యాల– 221263) 11.00, 2.00, 6.00, 9.00
నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్



మాట్లాడుతున్న డాక్టర్ సంజయ్‌కుమార్

రాయికల్: సీఎం కేసీఆర్ ప్రవేశపెడు తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యకర్తలంతా ఐక్యతగా ఉండి పార్టీ బలోపేతానికి కషి చేయాలన్నారు. త్వరలోనే పార్టీకి సంబంధించిన అనుబంధ కమిటీలను ప్రకటిస్తామన్నారు. అనంతరం భూపతిపూర్‌కు చెందిన లింగంగౌడ్‌కు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.11,500 మంజూరు కాగా చెక్కు పంపిణీ చేశారు. ఎంపీపీ పడాల పూర్ణిమ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనగందుల ఉదయశ్రీ, పార్టీ మండల అధ్యక్షుడు పడాల తిరుపతి, నాయకులు మోర హన్మాండ్లు, గన్నె రమాదేవి, శివనీతి రమ్య, బెజ్జంకి మోహన్, అనిల్, సాయాగౌడ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

Zone Guide

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సంజీవాచారి



సంజీవచారి

రాయికల్: రాయికల్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సంజీవాచారి, ప్రధాన కార్యదర్శిగా తొగిటి గోపి, ఉపాధ్యక్షుడిగా తొగిటి రాజేశం, వట్టిమల్ల గంగాధర్, కోశాధికారిగా పోలాస సింహచారి, సహ కార్యదర్శిగా ఉప్పుల బ్రహ్మచారి, కడార్ల శ్రీనివాస్‌ను నియమించినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు తొగిటి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి ప్రసాద్ మంగళవారం తెలిపారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా నర్సయ్య



రాపర్తి నర్సయ్య



సతీశ్

రాయికల్: పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడిగా రాపర్తి నర్సయ్య (బోర్నపల్లి), ప్రధాన కార్యదర్శిగా దొంతి సతీశ్ (కొత్తపేట), అసోసియేట్ అధ్యక్షుడిగా లక్కాడి రాజిరెడ్డి (ఉప్పుమడుగు), ఉపాధ్యక్షులుగా పరమేశ్వర్ (ఆలూరు), మహిళా ఉపాధ్యక్షులుగా సరోజ (రాయికల్), కార్యదర్శిగా చిలువేరి విజయ్ (కొత్తపేట), మహిళా కార్యదర్శిగా రాధ (రామాజీపేట), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎలిగేటి నరేశ్ (మైతాపూర్), చిలువేరి రమేశ్ (కై రిగూడెం), బెజ్జంకి హరికృష్ణ (ఇటిక్యాల), కడకుంట్ల వినోద్ (కట్కాపూర్), దీకొండ మల్లేశం (కట్కాపూర్)ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి మంగళవారం ప్రకటించారు.

సామూహిక సెలవుపత్రాలు అందజేత

జగిత్యాల రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగులు జిల్లా పంచాయతీ అధికారి రాజన్నకు సెప్టెంబర్ 1నుంచి సామూహిక సెలవు పత్రాన్ని మంగళవారం అందజేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వసతులు కల్పించాలని చైర్‌పర్సన్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

జగిత్యాల: పట్టణంలో గణేశ్ నవరాత్రోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని గణేశ్ ఉత్సవసమితి నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ప్రధాన రహదారులపై గుంతలు పూడ్చాలని, నిమజ్జనం సాగే దారిలో వర్షపునీరు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్ల సంఖ్య, నీటితెప్పల సంఖ్య పెంచాలని కోరారు. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు రాజమల్లు, కార్యదర్శి వేముల సంతోశ్, వొల్లం మల్లేశం, ఆముద రాజు, బాలె శంకర్, కిశోర్‌సింగ్, బండారి మల్లేశం, చంద్రయ్య పాల్గొన్నారు.

అటవీప్రాంతంలో వాహనాల తనిఖీ

సారంగాపూర్: సారంగాపూర్ అటవీప్రాంతం గుండా జగిత్యాల, బీర్‌పూర్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు మంగళవారం తనిఖీ చేశా రు. ఎస్సై రణధీర్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి లేనివారికి జరిమానా విధించారు.

రికార్డుల సవరణ పరిశీలన

సారంగాపూర్: మండలంలోని బట్టపల్లి, సారంగాపూర్, పెంబట్ల గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమాన్ని తహసీల్దార్ వసంత పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది రైతుల భూవివరాలను కొత్తగా రూపొందించిన పహాణీ, 1బీ, ఇతర ధ్రువీకరణ పత్రాలను రైతుల ఇంటి వద్దకు వెళ్లి సరిగా ఉన్నాయో లేదో అన్న విషయంపై రైతుల సమక్షంలో పరిశీలించి, విచారణ జరిపారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ వంశీకృష్ణ, సీనియర్ సహాయకులు మధుసూదన్‌రావు ఉన్నారు.

కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలి

- ఆర్డీవో నరేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

జగిత్యాల క్రైం: ప్రజలందరూ కులమతాలకతీతంగా గణేశ్, బక్రీద్ పండుగలను ప్రశాంతత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆర్డీవో నరేందర్ కోరారు. పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో శాంతికమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గణేశ్ మండపాల ఏర్పాటు కోసం పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం అనుమతులు తీసుకోవడం అవసరమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు నిర్వహించుకునే పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డీఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వినాయక మండపాల ఏర్పాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండాలని, డీజే సౌండ్లకు అనుమతి లేదని చెప్పారు. వినాయక మండపాలకు బాధ్యత గల పర్యవేక్షణ కమిటీ అవసరమని, అందుకే పోలీసుశాఖ నుంచి మున్సిపల్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. గణేశ్, బక్రీద్ పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఘనంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి, పట్టణ సీఐ ప్రకాశ్, తహశీల్దార్ రాజమనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అనిల్‌కుమార్
అంశం : పంటల సాగు
ఏవో, రాయికల్



ప్రశ్న: మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న పంటలు?

జవాబు: బోర్నపల్లి, దావన్‌పల్లి, జగన్నాథపూర్, కట్కాపూర్ గ్రామాల్లో పత్తిపంట సాగు చేస్తున్నారు. మిగతా గ్రామాల్లో వరి, మొక్కజొన్న, పసుపు వంటి పంటలు సాగు చేస్తున్నారు.

ప్రశ్న: ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు సాగవుతున్నాయి?

జవాబు: రాయికల్ మండలంలో 4076 ఎకరాల్లో వరి, 2 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 830 ఎకరాల్లో సోయా, 1820 ఎకరాల్లో పసుపు, 720 ఎకరాల్లో పత్తి పంటలు సాగుచేస్తున్నారు.

ప్రశ్న: ప్రస్తుతం వరి పంటకు వచ్చే తెగుళ్లు ఏమిటి? నివారణ చర్యలు?

జవాబు: వరి పంటకు ముఖ్యంగా అగ్గి తెగులు, పాపుడ తెగులు, మొగి పురుగు వంటివి వరి పంటకు సోకుతాయి. వీటిని నివారించేందుకు కార్టప్‌హైడ్రో క్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 నుంచి 10 కిలోల చొప్పున నాట్లు వేసిన 20 రోజుల్లోపు వేయాలి.

ప్రశ్న: రాయికల్ మండలానికి సబ్సిడీ ట్రాక్టర్లు ఎన్ని మంజూరయ్యాయి?

జవాబు: రాయికల్ మండలానికి సబ్సిడీ ట్రాక్టర్లు 8 మంజూరు కాగా జనరల్‌కు 6, ఎస్సీలకు ఒకటి, ఎస్టీలకు ఒకటి మంజూరయ్యాయి. ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం సబ్సిడీ, జనరల్‌కు 50 శాతం సబ్సిడీతో మంజూరయ్యాయి.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

బీర్‌పూర్: గ్రామాల్లో ఈనెల 25 నుంచి పదిరోజుల పాటు జరిగే వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని బీర్‌పూర్ ఎస్సై ఆరోగ్యం అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటు ప్రతీ గణేశ్ మండప శాంతి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ మైకు పర్మిషన్ తీసుకోవాలని, డీజే సౌండ్స్ పెట్టరాదని సూచించారు. నిమజ్జన వేడుకల్లో గొడవలు,అల్లర్లు సృష్టించిన వారిపై చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండపాల వద్ద కరెంటుకోసం ప్రత్యేక డీడీలు చెల్లించి, కరెంటును వాడుకోవాలని సూచించారు. తహసీల్దార్ రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
 1) గోదావరి 2) కృష్ణా
 3) శరావతి 4) మహానది
2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
 1) అంతర్వేది 2) దివిసీమ
 3) హంసలదీవి 4) కృష్ణపట్నం
3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
 1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
 2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
 3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
 4) భారత్‌లో అతి పొడవైన నది గంగా
4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
 1) సింధూ, బ్రహ్మపుత్ర
 2) బ్రహ్మపుత్ర, గంగా
 3) సింధూ, గంగా
 4) గంగా, యమున
5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
 1) గంగా, సింధూ
 2) గంగా, బ్రహ్మపుత్ర
 3) బియాస్, తపతి
 4) సింధూ, బ్రహ్మపుత్ర
6. కృష్ణానది జన్మస్థానం ఏది?
 1) మానస సరోవరం
 2) మహాబలేశ్వరం
 3) త్రయంబకేశ్వర్
 4) చిక్‌బల్లాపూర్
7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
 1) కావేరి 2) నర్మద
 3) చంబల్ 4) బ్రహ్మపుత్ర
8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
 1) చంబల్ 2) కృష్ణా
 3) గోదావరి 4) నర్మద
9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
 1) కృష్ణా 2) తుంగభద్ర
 3) మంజీర 4) పెన్నా
10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
 1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
 3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ
11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
 1) కర్ణావతి 2) భాగీరథి
 3) జమున 4) పద్మ
12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
 1) వారణాసి 2) అలహాబాద్
 3) కాన్పూర్ 4) లక్నో
13. జతపరచండి.
 జాబితా-I
 i) కుమవున్ హిమాలయాలు
 ii) నేపాల్ హిమాలయాలు
 iii) పంజాబ్ హిమాలయాలు
 iv) అసోం హిమాలయాలు
 జాబితా-II
 a) ఇండస్, సట్లెజ్ మధ్య
 b) కాళీ, తీస్తా మధ్య
 c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
 d) సట్లెజ్, కాళీ మధ్య
 1) i-c, ii-d, iii-b, iv-a
 2) i-c, ii-b, iii-d, iv-a
 3) i-d, ii-b, iii-a, iv-c
 4) i-d, ii-c, iii-a, iv-b
14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
 1) నర్మద 2) గండక్
 3) తపతి 4) గోదావరి
15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
 1) అసోం 2) త్రిపుర
 3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్
16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
 1) గోదావరి 2) నర్మద
 3) కావేరి 4) కృష్ణ
17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
 1) జీలం – వెరినాగ్
 2) చీనాబ్ – బారాలప్చాలా
 3) రావి – రోహ్‌తంగ్ కనుమ
 4) సట్లెజ్ – రూపానగర్
18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
 1) సిక్కిం, అసోం
 2) అసోం, మేఘాలయ
 3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
 4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం
19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
 1) గంగా 2) కృష్ణా
 3) కావేరి 4) బ్రహ్మపుత్ర
20. 'భీమ' దేనికి ఉపనది?
 1) కృష్ణా 2) గోదావరి
 3) నర్మద 4) కావేరి
21. గోదావరి నదికి మరో పేరు?
 1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
 3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ
22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
 1) గోదావరి 2) కృష్ణా
 3) తపతి 4) కావేరి
23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
 1) గోమతి 2) సట్లెజ్
 3) గంగా 4) సరయు
24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
 1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
 3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.
25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
 1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
 3) చిత్రావతి 4) కుందేరు
26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
 1) బియాస్ 2) చీనాబ్
 3) రావి 4) సట్లెజ్
27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
 1) తపతి 2) శరావతి
 3) కావేరి 4) భీమ
28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
 1) తమిళనాడు, రాజస్థాన్
 2) కేరళ, మణిపూర్
 3) కేరళ, ఒడిశా
 4) ఒడిశా, రాజస్థాన్
29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
 1) నేత్రావతి 2) లూని
 3) సబర్మతి 4) తపతి
30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
 1) గంగాడెల్టా 2) కేరళతీరం
 3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా
31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
 1) గంగ 2) యమున
 3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది
32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
 1) రావి 2) సట్లెజ్
 3) జీలం 4) చీనాబ్
33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
 1) సాంబార్ సరస్సు
 2) అష్టముడి సరస్సు
 3) లోనార్ సరస్సు
 4) అన్నాసాగర్ సరస్సు
34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
 1) అయోధ్య – సరయు
 2) సూరత్ – తపతి
 3) పనాజి – కావేరి
 4) లుధియానా – సట్లెజ్
35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
 1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
 2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
 3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
 4) కర్ణాటక, తమిళనాడు
36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
 1) కావేరి 2) కృష్ణా
 3) పెన్నా 4) గోదావరి
37. కింది వాటిలో సరికానిది ఏది?
 1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
 2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
 3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
 4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది
38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
 1) సింధూ 2) యమున
 3) గంగ 4) బ్రహ్మపుత్ర
39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
 1) గోమతి 2) గోదావరి
 3) నర్మద 4) తపతి
40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
 1) నర్మద 2) తపతి
 3) శరావతి 4) కావేరి
41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
 1) గోదావరి 2) గోమతి
 3) బ్రహ్మపుత్ర 4) కావేరి
42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
 1) గంగ 2) బ్రహపుత్ర
 3) యమున 4) గోదావరి
43. కింది వాటిలో సరికానిది ఏది?
 1) కోల్‌కతా – హుగ్లీ
 2) మధురై – కావేరి
 3) ఢిల్లీ – యమున
 4) రూర్కెలా – బ్రహ్మణీ
44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
 1) గోమతి 2) గంగ
 3) బ్రహ్మపుత్ర 4) యమున
45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
 1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
 3) టిబెట్ పీఠభూమి
 4) పూర్వాంచల్ పర్వతాలు
46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
 1) పెన్నా 2) గోదావరి
 3) కృష్ణా 4) తుంగభద్ర
47. కెన్ నది జన్మస్థానం ఏది?
 1) బండార్ పుంచ్ శిఖరం
 2) జనపావో కొండలు
 3) వరాహ పర్వతాలు
 4) కైమూర్ కొండలు
48. కింది వాటిలో సరికానిది ఏది?
 1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
 2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
 3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
 4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు
49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
 1) మహానది 2) పెన్నా
 3) తపతి 4) నర్మద
50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
 1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
 3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్
51. కింది వాటిలో సరికానిది ఏది?
 1) గౌహతి – బ్రహ్మపుత్ర
 2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
 3) శ్రీరంగపట్నం – పెన్నా నది
 4) కటక్ – మహానది
52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
 1) మహానది 2) దామోదర్
 3) యమున 4) సబర్మతి
53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
 1) బెట్వా 2) చంబల్
 3) కోసి 4) యమున
54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
 1) నర్మద 2) తపతి
 3) యమున 4) దామోదర్
55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
 1) కుందేరు 2) సిగిలేరు
 3) లోకపావని 4) చెయ్యేరు
56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
 1) అలహాబాద్ 2) పాట్నా
 3) రుద్ర ప్రయాగ 4) చాప్రా
57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
 1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
 2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
 3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
 4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్
58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
 1) గంగా 2) సింధు
 3) యమున 4) బ్రహ్మపుత్ర
59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
 1) పశ్చిమ బెంగాల్
 2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
 4) ఉత్తరాఖండ్
60. కింది వాటిలో సరైంది ఏది?
 1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
 2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మూ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
 3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
 4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.





Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$
2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$
3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$
4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$
5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$
6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these
7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these
8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these
9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these
10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%
11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these
12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these
13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these
14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these
16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these
17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these
18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these
19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***
2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***
3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***
4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***
5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***
6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d
7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c
8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***
9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***
10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d
11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a
12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***
13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***
14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***
15. 6 7 16 51 208 ?=1045 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045
Ans: a
16. 3 5 8 12 17 ? = 23 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***
17. 1 ⇒ 1^3, 8 ⇒ 2^3, 27 ⇒ 3^3, 64 ⇒ 4^3, ? = 5^3 ⇒ 125
216 ⇒ 6^3, 343 ⇒ 7^3
∴ ? = 5^3 = 125 ***Ans: c***
18. 4 6 12 ?=30 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30
Ans: d
19. 18 21 16 23 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

ఆడపడుచులకు బతుకమ్మ చీర

చీరల పంపిణీకి సన్నాహాలు

- 3.20 లక్షలమందికి లబ్ధి
- జిల్లాలో మూడు కేంద్రాల గుర్తింపు

రాయికల్(జగిత్యాల): తెలంగాణ మహిళలు తొమ్మిది రోజులపాటు జరుపుకునే బతుకమ్మపండగకు రాష్ట్రప్రభుత్వం చీరెలు బహూకరించనుంది. తెల్లరేషన్‌కార్డు ఉన్న మహిళలందరికీ చీరెలు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసింది. జిల్లావ్యాప్తంగా ఉన్న మహిళలకు సరిపడా చీరెల తయారీకి ఇప్పటికే సిరిసిల్ల నేత కార్మికులకు ఆర్డర్లు ఇచ్చింది.

మూడు స్టాక్ పాయింట్లు:
బతుకమ్మను తొలిరోజు ఎంగిలిపూలుగా.. చివరిరోజు సద్దుల బతుకమ్మ పేరిట మహిళలు ఘనంగా జరుపుకుంటారు. ఈఏడాది సెప్టెంబర్ 20 నుంచి ఎంగిలిపూలను నిర్వహించుకునేందుకు సిద్ధపడుతున్నారు. వీరికోసం గ్రామాల్లో పంపిణీ చేయడం కోసం జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురిలో స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేయాలని అధికారులు గుర్తించారు. ఈ స్టాక్



పాయింట్ల ద్వారా బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నారు.

సిరిసిల్ల నుంచి రానున్న చీరలు
రాష్ట్రం ఏర్పడిన అనంతరం పండుగల నిర్వహణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులోభాగంగానే రంజాన్ సందర్భంగా ముస్లింలకు, క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ చేసింది. ఈ క్రమంలో బతుకమ్మ పండుగకు హిందుమహిళలకూ చీరెలు పంపిణీ చేయాలని భావించింది. జిల్లామహిళలకు సరిపడా చీరెలను సిరిసిల్లజిల్లా నేత కార్మికులతో తయారు చేయిస్తోంది.

3.20లక్షల మందికి లబ్ధి
జిల్లాలోని 18 మండలాల్లో 3,45,951మంది తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో ముస్లింలు, క్రిస్టియన్లను తీసేస్తే.. 3.20లక్షల మందికి బతుకమ్మ చీరెలు అవసరం. మండలాల వారీగా పరిశీలిస్తే.. బీర్‌పూర్‌లో 7,746మందికి, బుగ్గారంలో 7,762, గొల్లపల్లిలో 17,280, కొడిమ్యాలలో 16,737, మేడిపల్లిలో 18,769, రాయికల్‌లో 23,204, సారంగాపూర్‌లో 9031, ధర్మపురిలో 19,970, పెగడపల్లిలో 17,723, మల్యాలలో 17,533, కథలాపూర్‌లో 16,783, జగిత్యాల రూరల్‌లో 20,895, జగిత్యాలలో 36,604, ఇబ్రహీంపట్నంలో 14,489, మెట్‌పల్లిలో 32,739, కోరుట్లలో 35,745, మల్లాపూర్‌లో 18,555, వెల్గటూర్‌లో 18,383 మందికి లబ్ధి కలగనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు రేషన్‌షాపుల ద్వారా.. లేదా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నారు.

ఆనందం కలుగుతోంది



ఆడపడుచుల కోసం బతుకమ్మ పండగకు చీరెలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. ఇది మా ఆడపడుచుకులకు ఎంతో ఆనందాన్నిస్తోంది. ముఖ్యంగా ఆడపడుచు ఎంపీ కవిత, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మా తరపున ధన్యవాదాలు.

- పడాల పూర్ణిమ, ఎంపీపీ

పంపిణీకి ఏర్పాట్లు



ప్రభుత్వం నిర్ణయం మేరకు చీరెలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే జిల్లాలో మూడు స్టాక్‌పాయింట్లు గుర్తించాం. వాటిద్వారా వచ్చేనెల నుంచి చీరలు పంపిణీ చేయనున్నాం. కలెక్టర్ ఆదేశాల మేరకు సన్నాహాలు చేస్తున్నాం. అర్హులైన ప్రతి మహిళకూ చీరె పంపిణీ చేస్తాం.

- అరుణశ్రీ, డీఆర్డీఏ పీడీ

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

- గోశాలకు తరలించిన పోలీసులు



పోలీసులు పట్టుకున్న ఆవులు

వెల్గటూరు(ధర్మపురి): వెల్గటూరు మండలం రాజారాంపల్లి గ్రామ శివారు నుంచి అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న 33 ఆవులను ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పట్టుకుని గోశాలకు తరలించారు. పట్టుబడిన ఆవుల విలువ రూ.4లక్షలు ఉంటుందని ఎస్సై తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం నుంచి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరుకు అనిల్, గంగాధర్ అనే ఇద్దరు ఆవులను అక్రమంగా తరలిస్తున్నారు. పశువుల వ్యాపారులైన వీరు 23 ఆవులు 10 కోడెలు దూడలను వ్యాన్‌లో తెస్తున్నారు. రాజారాంపల్లి శివారులో ఎస్సై తనిఖీ చేయగా ఆవులు కనిపించాయి. వ్యాన్‌ను స్టేషన్‌కు తరలించి నిందితులపై కేసు నమోదు చేశారు. ఆవులను జిల్లాలోని తాటిపల్లిలోని గోశాలకు తరలించారు.

గోవులను వధించడం నేరం: ఎస్పీ
జగిత్యాలక్రైం: గోవులను వధించడం నేరమని ఎస్పీ అనంతశర్మ అన్నారు. వెల్గటూర్ మండలం రాజారాంపల్లి వద్ద పట్టుబడిన 23 ఆవులు, 9 కోడెలను తాటిపల్లిలోని గోశాలకు అప్పగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గోవులను వధించడం నిషేదమని, ఈ విషయాన్ని అన్నివర్గాల వారికీ సమాచారమిచ్చామని పేర్కొన్నారు. పశువుల సంతల్లో గోవధ నిషేద ఫ్లెక్సీల ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట సీఐలు శ్రీనివాస్‌చౌదరి, శ్రీనివాస్, సర్వర్, ఎస్సైలు కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, నవీన్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఫిర్యాదు



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లి(కోరుట్ల): మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణిపై మంగళవారం టీఆర్ఎస్ నాయకులు ఎస్సై అశోక్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఉమారాణి నిబంధనలకు విరుద్ధంగా తమ వాహనానికి పోలీస్‌సైరన్ అమర్చుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వివరించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు బర్ల సాయన్న, పూదరి శ్యాం, లింగంపల్లి సంజీవ్, చెర్లపల్లి ఆనంద్, ముంజ సత్తయ్య, గజం రవి, గైనీ శ్రీనివాస్, తుంగూరి మహేందర్‌లు ఉన్నారు.

సుద్దపల్లి పంచాయతీ రికార్డుల సీజ్

పెగడపల్లి(ధర్మపురి): మండలంలోని సుద్దపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను మంగళవారం సీజ్ చేసినట్లు ఈవోపీఆర్డీ జయశీల తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజు విధుల పట్ల పంచాయతీ రికార్డులు, గ్రామ సభలు క్రమంగా నిర్వహించడం లేదని పంచాయతీ కార్యదర్శి రాంకృష్ణరాజుపై ఉపసర్పంచ్ స్వామి ఎంపీడీవో దివ్యదర్శన్‌రావుకు ఇటీవల ఫిర్యాదు చేశాడు. పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి వాటిని సీజ్ చేసినట్లు ఆమె వివరించారు.

నెలరోజులుగా వైద్య పరీక్షలు బంద్



మల్యాల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం



మల్యాల ఆస్పత్రిలో తాళం వేసి ఉన్న ల్యాబ్

- ల్యాబ్ టెక్నీషియన్ లేక గదికి తాళం
- ఇబ్బంది పడుతున్న రోగులు

మల్యాల(చొప్పదండి): మల్యాల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నెలరోజులు ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో పరీక్షలు చేయడం లేదు. నిత్యం ఆస్పత్రికి ఔట్ పేషంట్లు కనీసం 100 మందికి తగ్గకుండా వస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులు పరీక్షలు చేయించుకోకుండానే మందులు తీసుకుని వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతినెలా సాధారణ పరీక్షల కోసం వచ్చే గర్భిణులకు సైతం కనీసం హిమోగ్లోబిన్ పరీక్షలు చేసేవారు కరువయ్యారు. ఒకవైపు వైరల్ ఫీవర్స్‌తో రోగుల తాకిడి పెరుగుతున్నా.. నెలరోజులుగా ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించాలని కోరుతున్నారు.

నెలరోజులుగా ల్యాబ్‌కు తాళం..
ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసిన 104 సిబ్బంది వెళ్లిపోవడంతో నెల రోజులుగా వైద్య పరీక్షలు చేసే గదికి తాళం తెరవడం లేదు. ఆస్పత్రిలో హిమోగ్లోబిన్, యూరిన్-అల్బుమిన్ షుగర్, బ్లడ్ షుగర్, బ్లడ్ గ్రూప్, మలేరియా పారసైట్‌కిట్, యూరిన్ ప్రెగ్నెన్సీ పరీక్ష, హెచ్ఐవీ, హెచ్‌బీఎస్‌ఏజీ, తెమడ పరీక్షలు చేయాల్సి ఉండగా.. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో చేయడం లేదు. నెలరోజులుగా ల్యాబ్ గదికి తాళం వేయడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఎటువంటి పరీక్షలు చేసుకుకుండానే మందులు తీసుకుని వెళ్తున్నారు. ఈ విషయమై ఆస్పత్రి వైద్యుడు అరుణ్‌కుమార్‌ను 'సాక్షి' వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో పరీక్షలు చేయడం లేదని తెలిపారు.

ఆయిల్‌మిల్లులపై దాడులు

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలం ధరూర్‌లోని ఓంసాయి ఆయిల్‌మిల్లులో కలెక్టర్, సివిల్‌సప్లై ఆదేశాల మేరకు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఆయిల్ మిల్లులోని నిలువ వివరాలను, రికార్డులను పరిశీలించారు. లైసెన్స్‌పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సహాయ సరఫరా అధికారి స్వామికుమార్, హరికిరణ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.



నూనెప్యాకెట్లను పరిశీలిస్తున్న అధికారులు

జంగమ సమాజం జిల్లా కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

జగిత్యాలరూరల్: జంగమ సమాజం జిల్లా కమిటీని మంగళవారం జిల్లాకేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులు సమావేశమై.. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దొమ్మాటి అమరేందర్, ఉపాధ్యక్షుడిగా బూస ప్రవీణ్, కార్యదర్శిగా మహ్మద్ భద్రయ్య ఎన్నికయ్యారు.

స్వచ్ఛభారత్ సలహాలు, సూచనలకు ఆహ్వానం

జగిత్యాల: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి పారిశుధ్యానికి సంబంధించిన ఆరు అంశాలకుగాను సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ శరత్ తెలిపారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చని, కేంద్ర తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో బడిపిల్లలు, కాలేజీ విద్యార్థులు, వృత్తి నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు, నిష్ణాతులు, సంస్థలు, ఇతరులు పాల్గొనాలని కోరారు.

- మరుగుదొడ్ల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు సాంకేతిక పరిష్కారాలు.
- మరుగుదొడ్ల ఉపయోగం, పరిశుభ్రత కోసం ప్రజల ప్రవర్తనలో మార్పునకు ఆలోచన రేకెత్తించే చర్యలు.
- వివిధ రకాల సంక్లిష్ట భౌగోళిక ప్రాంతాలకు అనువైన మరుగుదొడ్డి నిర్మాణ పద్ధతులు
- పాఠశాలల్లో మరుగుదొడ్ల వాడకం, నిర్వహణకు ఆచరణ అంశాలు
- మానవ మలవ్యర్థాల సత్వర కూల్చివేతకై పరిష్కారాలు

ఈ అంశాలపై సలహాలు, సూచనలు కోరుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్తమమైన మూడు సూచనలు పరిగణనలోకి తీసుకుని వారికి బహుమతులు అందించనున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.1.50 లక్షలు, తృతీయ బహుమతి రూ.50వేలు అందిస్తామని వెల్లడించారు. దరఖాస్తు చేయాలనుకునే వారు innovate. mygov. in ద్వారా వెబ్‌సైట్‌లో SWACHHATHON 1.0 ను క్లిక్‌చేసి పోటీ పేజీని చేరుకోవచ్చు. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31 చివరితేదీగా పేర్కొన్నారు.

‘హరితహారం’ వేగవంతం చేయాలి

పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

జగిత్యాల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, లక్ష్యాన్ని సాధించాలని ప్రభుత్వ పర్యావరణ అటవీ రాష్ట్ర సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రజిత్‌కుమార్ అన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యంమేరకు మొక్కలు నాటాలని సూచించారు. గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, జియో ట్యాగింగ్ ప్రక్రియ వెనువెంటనే హరితహారం సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అటవీశాఖ, డీఆర్డీఏ, వ్యవసాయం, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో సరాసరి 56శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు. హరితదళాలు పూర్తిస్థాయిలో భాగస్వాములను చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ వర్షాలు లేక మొక్కలు నాటడంలో కొంత విరామం వచ్చిందని, ఇప్పుడు వర్షాలు పడుతున్నందున విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని వివరించారు. సెప్టెంబర్ 15లోగా లక్ష్యం సాధిస్తామని చెప్పారు. ఉపాధిహామీ కూలీలకు 5.98 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. 84 శాతం జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తిచేసినట్లు చెప్పారు.జిల్లాలో 40,756 మందిని హరితరక్షకదళంలో సభ్యులుగా చేసినట్లు పేర్కొన్నారు. డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ, అటవీ శాఖ అధికారి రమేశ్, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీధర్, ఏపీడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రతి కళాశాలలో మొక్కలు నాటాలి

ప్రతి కళాశాలలో మొక్కలు నాటాలని కలెక్టర్ శరత్ అన్నారు. కలెక్టరేట్‌లో వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలలో 30 ఎకరాల భూమి ఉందని, పండ్ల మొక్కలు ప్రణాళికాబద్ధంగా నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు డ్రిప్ పద్ధతి ఏర్పాటుచేయాలన్నారు. పొదలను తొలగించాలని సూచించారు. ఈజీఎస్ ద్వారా వెంటనే ఈ పనులు చేపట్టాలని సూచించారు. కెనాల్ నుంచి తాటిపల్లి జంక్షన్‌వరకు రోడ్డుపై ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. జిల్లాలోని 170 కి.మీ మేర ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ప్లాంటేషన్‌కు చర్యలు చేపట్టాలని సూచించారు.

చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest
Brought to you by Dukes Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో ‘సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్’

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని ‘సాక్షి’ కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.‘సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్’లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017 — SAKSHI MATH BEE

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - ‘పోస్టర్ మేకింగ్’
- లిటరరీ - ‘ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - ‘పెయింటింగ్’
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - ‘డ్యాన్స్ (సోలో/గ్రూప్)’, సింగింగ్
- స్పోర్ట్స్ - ‘క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

Sakshi City Office, Beside Mamatha Theator, Collectrate Road, Karimnagar.
9951602958కు కాల్ చేయవచ్చు.

2.52లక్షల మందికి ఎంఆర్ టీకాలు

మెట్‌పల్లి(కోరుట్ల): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 2.52లక్షల మంది విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి షమీయుద్దీన్ తెలిపారు. మండలంలోని వెంకట్రావ్‌పేటలో ఉన్న బ్రూక్లిన్ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేయగా.. షమీయుద్దీన్ పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు జిల్లాలో 69,962 మంది విద్యార్థులకు టీకాలు వేశామని, సెప్టెంబర్ మొదటి వారంలోగా ప్రతి విద్యార్థికి టీకా వేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిన్నారులు వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకాను వేయించాలని కోరారు.



పెగడపల్లి: మండలలోని బతికపల్లి పోచమ్మ గుడి సమీపంలో తారు రోడ్డుపై లోతైన గుంతలు ఏర్పడి ప్రయాణిలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి నీరు నిలిచి గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

టార్గెట్ పూర్తయ్యేనా?

- నియోజకవర్గంలో హరితహారం 30 శాతమే
- ఇంకా 27 లక్షల మొక్కలు నాటాలి
- మిగిలింది వారం రోజులే

పెగడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్నా..అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం అనుమానంగానే కనిపిస్తోంది. కార్యక్రమం ప్రారంభించిన 50 రోజులు దాటినా ఇప్పటి వరకు టార్గెట్‌లో 30 శాతం మాత్రమే పూర్తయింది. నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో 10.40 లక్షలకు గానూ 4 లక్షలు, ధర్మపురిలో 11.60 లక్షలకు 4.25 లక్షలు, గొల్లపల్లిలో 10 లక్షలకు 3.42 లక్షలు, వెల్గటూర్‌లో 10.40 లక్షలకు 3.41 లక్షల చొప్పున మొక్కలు నాటారు. పూర్తిస్థాయిలో లక్ష్యం చేరుకోవాలంటే ఇంకా 27 లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. కలెక్టర్ శరత్ తొలుత ప్రకటించిన ప్రకారం ఈ నెల 15తో గడువు ముగియాల్సి ఉండగా, ఈ నెల 31 వరకు పొడిగించారు. దీంతో హరితహారం కార్యక్రమానికి ఇంకా వారం రోజులే మిగిలి ఉంది. నియెజకవర్గంలో కొన్ని రోజులుగా హరితహారంలో జోరుగా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతున్నా లక్ష్యం మాత్రం 30 శాతానికే చేరుకుంది. ఇక మిగిలిన 70 శాతం టార్గెట్ చేరుకుంటుందా లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వేళ లక్ష్యం చేరని పక్షంలో మరికొన్ని రోజులు పెంచుకునే అవకాశం కూడా ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. గత నెల 12న మూడో విడత హరితహారం అట్టహాసంగా ప్రారంభమైన సంగతి అందరికీ తెల్సిందే. ఆరంభం నాటి నుంచి నేటి వరకు సర్పంచ్ నుంచి మంత్రులు, అటెండర్ నుంచి కలెక్టర్ వరకు, హోంగార్డు నుంచి ఎస్సీ వరకు చిన్న, పెద్ద, ప్రైవేటు, ప్రభుత్వ అన్న తేడా లేకుండా అన్ని వ్యవస్థలు, సంస్థలు, వ్యక్తులు హరితహారంలో పాల్గొంటున్నారు. ధర్మపురి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ఈశ్వర్, జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ అనంతశర్మలు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ ప్రజలను, అధికారులను ఉత్సాహపరుస్తున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో టార్గెట్ చేరాలంటే మరో 27 లక్షలు మొక్కలు నాటాల్సి ఉంది. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఇంత వరకు నాటిన మొక్కలకు జీవం పోశాయి. ఇంకా వారంపాటు వర్షాలు లేక పోయిన మొక్క బతికే అవకాశం లభించింది.



మొక్కలు నాటుతున్న అధికారులు



లక్ష్యం చేరుతాం

హరితహారం మూడో విడతలో నియోజకర్గవర్గానికి విధించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. పక్షం రోజులుగా వర్షాలు లేక పోవడతో మొక్కలు నాటడంలో కొంత జాప్యం జరిగింది. ఈ నెలాఖరు వరకు టార్గెట్ మేరకు మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నాం.

– లక్ష్మీనారాయణ, డీఆర్డీఏ పీడీ

మొక్కలను సంరక్షించాలి

ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి: మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యతలు కూడా తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. హరితహారంలో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి హరిత తెలంగాణకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వ, మార్కెట్ కమిటీ చైర్మన్ బాసునాయక్, టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, ఉపసర్పంచ్ లింగారెడ్డి, నాయకులు రమేశ్, రవి, నరేశ్ పాల్గొన్నారు.

చిన్నాపూర్‌లో హరితహారం

బుగ్గారం: హరితహారంలో భాగంగా మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో కార్యక్రమ నోడల్ అధికారి ఈవోపీఆర్డీ శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం భారీగా మొక్కలు నాటారు. గ్రామశివారులోని సంకెన్న బోరు ప్రాంతంలో 45 మంది కూలీలు ఉదయం నుంచి సాయత్రం వరకు రెండువేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ చిన్నాపూర్ గ్రామంలో 33,700 మొక్కలు, వెల్గొండలో 23,850 మొక్కలు నాటడానికి స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు చిన్నాపూర్‌లో 8000, వెల్గొండలో 12,454 మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించడం అందరూ బాధ్యతగా భావించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాదం కవిత, నాయకులు కొమురయ్య, హరిత దళం సభ్యులు బియ్యాల రాజేశ్వర్, గడ్డం రమేశ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్‌లో గ్రామసభ

వెల్గటూరు: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ గ్రామసభ మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధిహామీ కింద రూ.17.14 లక్షల నిధులతో జరిగిన 78 పనులు వివరాలను సామాజిక తనిఖీ వేదికసభ్యులు వివరాలు సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజుల సతీశ్, డీఆర్పీ మనోజ్, ఎఫ్ఏలు రమేశ్, బుసర్తి గంగారం తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఈవ్‌టీజింగ్ అరికట్టాలి

గొల్లపల్లి: పాఠశాలలు, కళాశాలల వద్ద విద్యార్థినులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న పోకిరీల ఆగడాలు అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సై ఉపేంద్రచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పోకిరిల ఆగడాలు పెరిగిపోతున్నాయని, వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుని ఈవ్‌టీజింగ్‌ను అరికట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల మహిపాల్, ప్రభుత్వ కళాశాల బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ముత్తు రాము, శ్రీనివాస్, ప్రవీణ్, సాయి, లక్ష్మీనారాయణ, నరేశ్, అరుణ్, రాకేశ్, అనిల్, సంజయ్ ఉన్నారు.

విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ధర్మపురి: మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. మండలంలోని దొంతాపూర్ పరిది మగ్గిడిలోని మైనార్టీ గురుకుల పాఠశాల ఇన్‌చార్జిగా ఉన్న లక్ష్మీనారాయణచారి స్థానంలో కొత్తగా మోహన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా చూస్తానన్నారు. నాణ్యమైన భోజనం అందించడంతోపాటు మెనూ తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోస్టల్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

ధర్మపురి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ సిబ్బంది మంగళవారం నుంచి నిరవధిక సమ్మెను చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16 నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ధర్మపురితోపాటు మండలంలోని నేరెల్ల తదితర గ్రామాల్లో గ్రామీణ డాక్ సేవకులు సమ్మె చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది రమేశ్, వాజిద్, సుజావొద్దీన్, విజయ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డీజేలకు అనుమతి ఇవ్వాలి



గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణశ్ మండపాల వద్ద డీజేలకు అనుమతి ఇవ్వాలి. హిందువులు ప్రశాంత వాతావరణంలో జరుపుకునే ఉత్సవాలకు పోలీసులు అంక్షలు పెడ్డటం సరికాదు. చిన్నపెద్ద తేడా లేకుండా ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఉత్సవాలు జరుపుకునే వినాయక మండపాల వద్ద ఏలాంటి షరుతులు లేకుండా డీజేల వినియోగానికి అనుమతి ఇవ్వాలి.

– మర్రిపల్లి సత్యం నంచర్ల

అదనపు గదులు నిర్మించాలి



మండల కేంద్రంలోని పాఠశాలలో తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నాం. ఇరుకు గదుల్లో చదువుకోలేక పోతున్నాం. చెట్ల కింద కూర్చోవాల్సి వస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఉన్నా ఎవరూ పట్టించుకుంట లేరు. విద్యార్థులు అవసరం మేరకు గదులు నిర్మించాలి.

– సమత విద్యార్థిని పెగడపల్లి

వెండితెర



లై: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ధర్మపురి: గణపతి నవరాత్రోత్సవాలు, బక్రీద్ ఒకే సమయంలో వస్తున్నందున అందరూ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ నవీన్‌కుమార్ కోరారు. ధర్మపురిలోని ఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గణేశ్ మండపాల నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహిచారు. ధర్మపురి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవరాత్రోత్సవాల సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి పంచాయతీ, ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. తొమ్మిది రోజులు పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. మత సామరస్యానికి నిలయమైన ఈ ధర్మపురిలో కులమతాల కతీతంగా హిందువులు, ముస్లింలు పండగలు జరుపుకోవడం గర్వకారణమన్నారు. నిమజ్జనం రోజున భారీ విగ్రహాలకు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక క్రేన్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గోదావరిలో ప్రమాదాలు జరుగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అంతకముందు ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీసులు సూచనలు పాటించాలని అనుమతి లేని డీజేలు, మండపాల వద్ద పేకాటలు తదితర కార్యక్రమాలు చేపట్టరాదన్నారు. నిమజ్జనం ఈసారి మధ్యాహ్నం 2 గంటల నుంచే ప్రారంభించాలన్నారు. ట్రాన్స్‌కో ఏఈ మహేందర్ మాట్లాడుతూ మండపాల వద్ద ఏర్పాటు చేసుకునే మైకుసెట్లు, విద్యుత్ అలంకరణల కోసం ప్రభుత్వానికి కొంత రుసుము చెల్లించి అనుమతి తీసుకోవాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ సంగి సత్తమ్మ, వైస్ ఎంపీపీ అయ్యోరి రాజేశ్, పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఎంపీటీసీ రమేశ్, నాయకులు బండారు లక్ష్మణ్, సంగి నర్సయ్య, సంగి శేఖర్, అనంతుల లక్ష్మణ్, జహంగీర్, ఎండీ.షబీర్, అలీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ నవీన్‌కుమార్

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

పెగడపల్లి: పండుగ వాతావరణంలో వేడుకలు జరుగాలని, అల్లర్లకు తావుండకూడదని ఎస్సై వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు. చవితి వేడుకల్లో ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. ఎలాంటి అలర్లకు పాల్పడకుండా శాంతియుతంగా నవరాత్రోత్సవాలు జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో విగ్రహాలు పెట్టిన ప్రతి ఒక్కరూ వివరాలను అందించాలన్నారు. మైక్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు చేసినా, పాటలు పాడినా, పేకాట ఆడినా ఉత్సవ కమిటీలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్‌కు అనుమతి తప్పని సరని ట్రాన్స్‌కో ఏఈ కమలేశ్ పేర్కొన్నారు. ఇందుకు మందుగానే విద్యుత్ కనెక్షన్ కోసం ఒక కిలో వాటుకు రూ.1,406 చొప్పున చెల్లించాలని సూచించారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ఏఎస్సై పోచయ్య, వివిధ గ్రామాల సర్పంచులు రాజు. జలపతి, మురళి, రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్‌కు అనుమతి తీసుకోవాలి

వెల్గటూరు: మండలంలోని వివిధ గ్రామాల్లోని గణేశ్ మండపాల నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కోసం తప్పనిసరిగా అనుమతి పొందాలని ట్రాన్స్‌కో ఏఈ సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతి లేకుండా తీగలకు తగిలించి విద్యుత్ చౌర్యం చేసే నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కరెంటు అనుమతి కోసం 1కెవీకి తక్కువగా ఉంటే రూ.1406, 1.5 కెవీకి రూ.2085, 2కెవీకి రూ.2748 డీఈఈ పెద్దపల్లి పేరుమీదు డీడీ తీసి ట్రాన్స్‌కో కార్యాలయంలో అప్పగించాలని సూచించారు. గణేశ్ మండపాల్లో ఎల్ఈడీ దీపాలు వినియోగించి విద్యుత్‌ను ఆదా చేయాలని కోరారు.

Zone Guide

టీఆర్ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షుడిగా బక్కనాయక్

పెగడపల్లి: టీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని ఏడు మోటలపల్లి తండాకు చెందిన బక్కనాయక్‌ను నియమిస్తూ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి మంగళవారం ఉత్తర్వు జారీ చేశారు.

మీజిల్స్ రుబెల్లా టీకాలు పంపిణీ



వెల్గటూరు: మండలంలోని వెల్గటూరు, కిషన్‌రావుపేట, సంకెనపల్లి, శాలపల్లి , శానబండ, పాతగూడూరు, స్థంభంపల్లి గ్రామాల తోపాటు వెల్గటూరులోని బ్రిలియంట్, శ్రీచైతన్య స్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం మీజిల్స్ రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పొడేటి లక్ష్మి పాల్గొన్నారు.

నేడు గ్రీన్‌డే

ధర్మపురి: జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు అందరూ బుధవారం గ్రీన్‌డే పాటించాలని కలెక్టర్ శరత్ సూచించారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు చూసుకోవాలని పేర్కొన్నారు. కొత్త మొక్కలు నాటాలని కోరారు.

గ్రామ సమస్యలపై ‘స్నేహమిత్ర’ దృష్టి



సమస్యలు తెలుసుకుంటున్న రమేశ్

ధర్మపురి: గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న స్నేహమిత్రయూత్ మంగళవారం గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించింది. మండలంలోని నేరెల్ల గ్రామానికి చెందిన స్నేహమిత్ర యూత్ వ్యవస్థాపకుడు జాజాల రమేశ్ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. మరుగుదొడ్లు, డ్రైనేజీలు, మురుగు కాలువలు, తాగునీరు, విద్య, విద్యుత్ తదితర సమస్యలపై పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ బిల్లులు, మరుగుదొడ్ల బిల్లులు, పింఛన్లు తదితర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తచెదారం తొలగించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ సమస్యలను నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

హరీశ్‌రావు సభను విజయవంతం చేయాలి

పెగడపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 28న మంత్రి హరీశ్‌రావు నిర్వహించే సభను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు గ్రండ ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశం జరిగింది. మండల కేంద్రంలో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ గోడౌన్, కోఆపరేటివ్ బ్యాంకు నూతన భవనం ప్రారంభించేందుకు మంత్రి హరీశ్‌రావు ఈ నెల 28న పెగడపల్లికి వస్తున్నారని, ఈ సందర్భంగా సభ ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకులు గజ్జల స్వామి, వోరుగంటి రమణారావు తెలిపారు. అభివృద్ధి పనుల ప్రారంభం అనంతరం తెలంగాణచౌక్ నుంచి సహకార బ్యాంకు వరకు యువజన విభాగం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సహకార సంఘం ఆవరణలో 1500 మందితో సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధక్షుడు మల్లారెడ్డి, నాయకులు సత్తయ్య, కరుణాకర్‌రావు, రాజు, జలపతి, లక్ష్మీనారాయణ, లక్ష్మీరాజం, స్వామి, ప్రభాకర్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : కావ్య
అంశం : మిషన్ భగీరథ
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ప్రశ్న: పెగడపల్లి మండలంలో ఎన్ని చేతి పంపులు ఉన్నాయి?ఎన్ని పని చేస్తున్నాయి?

జవాబు: మండలంలో 390 చేతి పుంపులు ఉన్నాయి. 45 చేతి పంపులు పని చేయడం లేదు.

ప్రశ్న: మిషన్ భగీరథ పనులు ఎంత వరకు వచ్చాయి?

జవాబు: మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు నీటిని అందించేందుకు రూ.10.60 కోట్లు మంజూరయ్యాయి. వీటి ద్వారా 29 ట్యాంకులు, పైపులైన్, నల్లా కనెక్షన్ పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: మిషన్ భగీరథ ట్యాంకుల నిర్మాణం ఎంత వరకు వచ్చింది?

జవాబు: ప్రస్తుతం 12 ట్యాంకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మిగతా 17 ట్యాంకుల నిర్మాణాలకు స్థలాలు ఎంపిక చేసి పనులు ప్రారంభిస్తాం.

ప్రశ్న: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు ఎప్పుడు నీరందిస్తారు?

జవాబు: ఈ డిసెంబర్ వరకు పనులు పూర్తి చేసి నీరందివ్వాల్సి ఉంది. ఆ మేరకు పనులు చురుగ్గా సాగుతున్నాయి.

ప్రశ్న: వచ్చే వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారా?

జవాబు: అప్పటి వరకు మిషన్ భగీరథ పథకం ద్వారా సరిపడా నీళ్లు అందుతాయని భావిస్తున్నాం. ఒక వేళ నీటి కొరత ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం.

- పెగడపల్లి

ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: ప్రభుత్వం గుడంబా విక్రేతలకు పునరావాస పథకం కింద స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాలని జగిత్యాల ఎక్సైజ్ సీఐ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మండలంలోని మద్దులపల్లి, ఆరవెల్లి, సుద్దపల్లి గ్రామాల్లో పునరావాస పథకం కింద మంజూరైన రూ.2 లక్షలతో ఏర్పాటు చేసుకున్న దుకాణాలను ఎంపీపీ సత్తయ్య, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎక్సైజ్ ఎస్సై రూపారెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. గుడుంబా తయారు చేయడం, విక్రయించడం నేరమన్నారు. దానిని తాగడం వల్ల అనేక కుటుంబాలు నాశనమవుతన్నాయని గ్రహించిన ప్రభుత్వం నిర్మూలించిందన్నారు. గుడుంబా తయారీపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందుకు రూ.2 లక్షలు మంజూరు చేస్తూ స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఇకపై వీటి ద్వారా ఆర్థికంగా బలపడుతూ సన్మార్గంలో పయనించాలని సూచించారు.

బాగుచేయాలి



మేడిపల్లి మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ పెట్రోల్ బంక్ ముందు రోడ్డులో వాటర్ పైపు లీకై రెండునెలలు గడుస్తున్నా గ్రామపంచాయతీ అధికారులు పట్టించు కోవడం లేదు. దీంతో రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బం దులు ఎదుర్కొంటున్నాం.

పంపిన వారు కట్ట సుదర్శన్, మేడిపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

సిబ్బంది లేక ఇబ్బంది

- ఖాళీగా రెండు ఏఎస్సై, నాలుగు హెడ్‌కానిస్టేబుల్ పోస్టులు
- 30 మంది కానిస్టేబుళ్లకుగాను 14 మంది విధులు
- శాంతిభద్రతల పరిరక్షణలో తిప్పలు



ఇబ్రహీంపట్నం: మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఒక ఎస్సై, ఒక ఏఎస్సై, ఒక హెడ్‌కానిస్టేబుల్‌తోపాటు 13 మంది కానిస్టేబుళ్లకుగాను 8 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరు ఏఎస్సైలు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 17 మంది కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 13 మంది కానిస్టేబుళ్లలో ఆరుగురు కానిస్టేబుళ్లు అటాచ్‌గా ఉన్నారు. వీరిలో ఒకరు డీసీఆర్‌బీ జగిత్యాల, ఒకరు జగిత్యాల సీఐ రూరల్‌కు, ఒకరు సీఐ మెట్‌పల్లి, ఒకరు వెల్గటూరు పోలీస్‌స్టేషన్‌కు అటాచ్‌గా ఉండగా ఇద్దరు బదిలీపై వెళ్లారు. ఒక కానిస్టేబుల్ సిక్ లీవ్‌పై వెళ్లారు. ఉన్న ఆరుగురు కానిస్టేబుళ్లలో ఒకరు రైటర్‌గా, ఒకరు కోర్టు కానిస్టేబుల్, మరొకరు కరీంనగర్, జగిత్యాల సెషన్ కోర్టు కానిస్టేబుల్‌గా, ఒకరు గన్‌మెన్‌గా చేస్తున్నారు. ముగ్గురు కానిస్టేబుళ్లే వివిధ బందోబస్తులకు వెళ్లాల్సి వస్తోంది. వీరిలో ఎవరో ఒకరు సెలవుపై వెళ్లడం జరుగుతుండడంతో పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది లేక వచ్చిన వారికి సమాధానం చెప్పలేక గంటల తరబడి నిలబడే పరిస్థితి వస్తోంది. గ్రా మాల్లో ఏదైనా అల్లర్లు జరిగితే పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేయలేక పోతున్నారు. ఒక్కొక్కసారి పోలీస్‌స్టేషన్‌లో రైటర్ మాత్రమే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు జిల్లాల సరిహద్దులోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు సిబ్బంది సంఖ్యను పెంచడానికి జిల్లా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వీపీవోలు లేక ఇబ్బందులు

పోలీస్ సిబ్బంది లేకపోవడంతో 20 గ్రామాల్లో పోలీస్‌లు ప్రజలతో స్నేహభావంగా ఉండాలని గ్రామానికి ఒక విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను నియమించారు. ఏ గ్రామానికైతే వీపీవోగా ఉన్న కానిస్టేబుల్ ఆ గ్రామ సమాచారం మొత్తం తెలిసి ఉండి గ్రామంలో ఏమైనా జరిగినా అధికారులకు తెలపాల్సి ఉంటుంది. కాని పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది లేకపోవడంతో గ్రామాల్లో వీపీవోలు కూడా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

న్యూస్ బాక్స్

అభివృద్ధి పనులు ప్రారంభించిన చైర్‌పర్సన్

మెట్‌పల్లి : పట్టణంలోని 17వార్డులో ఆరుచోట్ల మురికి కాల్వలపై నిర్మించే కల్వర్టుల పనులను మంగళవారం చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి భూమిపూజ చేసి ప్రారంభించారు. 14 ఆర్థిక సంఘం నిధులు రూ.3 లక్షలతో ఈ పనులను చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం 3,4,5 వార్డుల్లో నిర్వహించిన హరితహారంలో పాల్గొని స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. కౌన్సిలర్ చెర్లపల్లి పద్మ, కోఆప్షన్ సభ్యురాలు నవీనాసుల్తానా పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దు

ఇబ్రహీంపట్నం : విద్యార్థులు చెడుఅలవాట్లకు బానిసకావద్దని ఎస్సై రాంనాయక్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌పై వగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా విద్యార్థులు గంజాయికి అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కేసులు నమోదైతే పదేళ్ల జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తల్లిదండ్రులు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపేందుకు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాధన కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు

మెట్‌పల్లి : మెట్‌పల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలో మంగళవారం సాధన కమిటీ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాసమల్ల సురేశ్, నాంపల్లి గట్టయ్య, గురిజెల రాజిరెడ్డి, తొగిటి అంజయ్య, మారంపల్లి శ్రీనివాస్, గుంటుక సదాశివ్ తదితరులున్నారు.

వ్యాక్సినేషన్ పరిశీలన

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం తట్టు, రూబెల్లా టీకాలు వేశారు. ఎంపీపీవో హాజరయ్యారు. అనంతరం పాఠశాలలో 100 మొక్కలను నాటాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. సర్పంచ్ సత్యనారాయణ, హెచ్‌ఎం శ్రీరాం కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి



మెట్‌పల్లి: దీక్షలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

కోరుట్లటౌన్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు వి. గంగాధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్‌డిపో ఆవరణలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ 2017లో కొత్తగా రావాల్సిన వేతన సవరణ, సకల జనుల సమ్మెలో కార్మికులకు వేతనంతో కూడిన సెలవు, కార్మికుల తల్లిదండ్రులకు బస్‌పాసులు యథావిధిగా కొనసాగించాలని, సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడం, మహిళా కండక్టర్లను తొమ్మిది గంటల లోపు ముగిసే డ్యూటీ వేయడం, కార్మికులకు నెలకు మూడురోజులు సెలవులు ఇవ్వడం, చట్టప్రకారం డబుల్ డ్యూటీకి డబుల్ జీతం , తిరుపతి డ్యూటీకి 3గంటలు, పాలమూరు డ్యూటీకి 2 గంటలు ఓటీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు గడ్డం మధు, టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరీ బి.వి రావు, ఆర్. గంగాధర్, పి. శ్రీనివాస్, ఎస్.సి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష

మెట్‌పల్లి : డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జిల్లా సెక్రటరీ గట్ల రమేశ్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి అద్దె బస్సులను రద్దు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీచేసి అర్హులైన వారికి వెంటనే ప్రమోషన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎమ్‌ఆర్‌గౌడ్, సెక్రటరీ ప్రకాశ్, నాయకులు రఘువీర్, ఖాలీక్, ప్రవీణ్, సందీప్, సాగర్, మంజుల, రాజేశ్వరీ తదితరులున్నారు.

హరితహారంపై సమీక్ష

మల్లాపూర్: వీవీరావుపేట శివారులోని లింగాలరేవు వద్ద 24న హరితహారంలో 2లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో స్వరూప అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈజీఎస్ ఏపీడీ సుందరవరదరాజన్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మల్లాపూర్ తోపాటు అన్నిగ్రామాల్లో నేటి వరకు 4 లక్షల 50వేల గుంతలు తవ్వి, 2లక్షల 50 వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. 24న అటవీశాఖ మంత్రి జోగు రామన్న, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కలెక్టర్ శరత్ పాల్గొననున్నారని తెలిపారు. తహసీల్దార్ రాజేశ్వర్, ఎస్సై సతీశ్, ఎంఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మట్టి గణపతులను పూజించాలి



వినాయక చవితి పండగరోజున మట్టి గణపతులను పూజించాలి. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ఇంటికి తెచ్చుకుని పూజలు చేయాలి. యువజన సంఘాలు మట్టి గణపతులు నిలబెట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి.

- జక్కుల ప్రవీణ్‌కుమార్, కోరుట్ల

కబ్జా భూముల్లో పంటలు వేయరాదు

ఇబ్రహీంపట్నం : కబ్జా చేసిన ఎస్సారెస్పీ భూముల్లో పంటలు వేయరాదని తహసీల్దార్ సుజాత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జమీన్ బందీ–2 నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కబ్జాకు గురైన భూముల్లో కాకతీయ కాలువకు ఇరువైపులా కలెక్టర్ ఆదేశాల మేరకు హరితహారంలో వివిధరకాల మొక్కలు నాటుతామన్నారు. జమీన్‌బందీ–2లో రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎస్‌ఆర్ ఎస్పీ డీఈ పూర్ణచందర్ మాట్లాడుతూ కాకతీయ కాలువ వెంబడి మొక్కలు నాటుతామని రైతులు సహకరించాలని కోరారు.



వెండితెర



తెలుగు

జయ జానకి నాయకా: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
నేనే రాజు నేనే మంత్రి : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
గౌతంనందా: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;
ఫిదా: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

అన్నపూజ



అన్నపూజలో పాల్గొన్న భక్తులు

కోరుట్లటౌన్: శ్రావణమాస రుద్రాభిషేక మహోత్సవంలో భాగంగా మంగళవారం ఆంజనేయస్వామి దేవాలయంలో శివలింగానికి అన్నపూజ వైభవంగా నిర్వహించారు. అంతకుముందుగా రుద్రాభిషేకం, శాంతి హోమం, రుద్రార్చన, గౌరీదేవికి ఒడిబియ్యం, శివుడికి అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు అల్లాడి ప్రవీణ్, తాటికొండ అంజనేయులు, చిద్రాల వినోద్, కంటాల భాస్కర్, రాంశర్మ, భక్తులు పాల్గొన్నారు.

Zone Guide

కేజీబీవీలో 50 సీట్లు ఖాళీ

కథలాపూర్: మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరో తరగతి నుంచి పదోతరగతి వరకు 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి ఉన్న బాలికలు చేరవచ్చని ఎంఈవో ఆనందరావు తెలిపారు. అడ్మిషన్లు తీసుకున్న బాలికలకు ఉచిత విద్యతోపాటు భోజనవసతి ఉంటుందన్నారు. మండలంలోని బాలికలు మాత్రమే ఇందులో చేరవచ్చన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

మల్లాపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా రవీంద్రచారీ, టీటీయూ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీలో ఎంఈవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేయడమే లక్ష్యంగా సెప్టెంబర్ 1న ముకుమ్మడి సెలవుకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) మండల అధ్యక్షుడు కుంట భూమేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్యారపు వెంకటేష్, టీటీయూ మండల అధ్యక్షుడు బబ్బూరి రాజేందర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పబ్బ అనిల్, మండల అధ్యక్షుడు శ్రీధర్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఐలయ్య, సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు ఒజ్జ శ్రీనివాస్, గుర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం చేయండి

కథలాపూర్: ప్రతీ విద్యార్థి వివరాలను ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయాలని ఎంఈవో ఆనందరావు అన్నారు. మంగళవారం కథలాపూర్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడీడూ పిల్లలను బడిలో చేర్చుకోవాలన్నారు. వారంరోజుల్లో ఆధార్‌కార్డు అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సమావేశాన్ని సెక్టోరియల్ అధికారి బాలకిషన్ సందర్శించి పలు సూచనలిచ్చారు.

హరితహారంపై సమీక్ష

కోరుట్లరూరల్: హరితహారం నిర్వహణపై మండల రీసోర్స్ సెంటర్‌లో మంగళవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని ఈనెల31 వరకు పూర్తి చేయాలని వివరించారు. హరిత రక్షణ కమిటీలను నియమించి నాటిన ప్రతీమొక్కను సంరక్షించాలని, ప్రతీ బుధవారం గ్రీన్‌డే నిర్వహించాలని పేర్కొన్నారు. ఎంఈవో గంగుల నరేశం, హెచ్‌ఎం పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలించిన ఏపీడీ

మెట్‌పల్లి : మండలంలోని మెట్లచిట్టాపూర్‌లో ఉపాధి నర్సరీని ఏపీడీ సుందరవరదరాజన్, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ మంగళవారం పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చింతలపేట గ్రామంలో ఉపాధి నిధులతో నిర్మిస్తున్న వైకుంఠదామాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి మార్కింగ్ వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ శేఖర్, నాయకులు గురిజెల రాజిరెడ్డి, తోట చిన్నయ్య తదితరులున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

మల్లాపూర్: చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని పీహెచ్‌సీ డాక్టర్ ముకర్రం అన్నారు. మంగళవారం గొర్రెపల్లి, వీవీరావుపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల నివారణకు డ్రైనేజీల్లో మందు చల్లించాలని సర్పంచ్, వైద్యసిబ్బందికి సూచించారు. గర్భిణులు ఆరోగ్య కేంద్రాలోనే ప్రసవాలు చేసుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు కదుర్క రాధ, మచ్చర్ల సాయమ్మ, ఇస్లావత్ కరుణ, ఎంపీటీసీ నరేశ్, ఆరే సుజాత, హెచ్‌ఎం బాలకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఎంఆర్ టీకాలు

కథలాపూర్: కథలాపూర్ మండలం సిరికొండ, తాండ్ర్యాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ విద్యార్థికి టీకాలు వేయించాలన్నారు. రెండు గ్రామాల్లో 250 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. వైస్ ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, వైద్యాధికారి సరళ, సర్పంచులు దయ్యాల చిన్ననాగమల్లేశ్, బుదగుండ్ల పుష్ప, హెచ్‌ఎంలు చింత సురేశ్, అహ్మదుల్లాఖాన్, వైద్యసిబ్బంది ముక్తార్, కవిత, అరిసె సుధాకర్, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ : వీవీరావుపేటలో వ్యాక్సినేషన్ వేస్తున్న పీహెచ్‌సీ డాక్టర్ ముకర్రం

కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఆందోళన

మెట్‌పల్లి : కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన నిర్వహించారు. హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే రూ.14వేల వేతనం ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 29, 30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు, అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, యామ చిన్ననర్సయ్య, మధురమ్మ తదితరులున్నారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు

మంత్రులను కలిసిన గంభీర్‌పూర్‌వాసులు

కథలాపూర్: గంభీర్‌పూర్ టీఆర్ఎస్ నాయకులు మంగళవారం మంత్రులు జూపల్లి కృష్ణారావు, కడి యం శ్రీహరిలను కలిశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలువాడల్లో సీసీ రోడ్లకోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించినట్లు టీఆర్ఎస్ నాయకులు ఎగ్యారపు లింబాద్రి, మల్లారెడ్డి, జలేందర్, బాల గంగారాం తదితరులు తెలిపారు.



మంత్రి కృష్ణారావుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇంటర్వ్యూ



సయ్యద్ సైదొద్దీన్
అంశం : ఎల్ఆర్ఎస్,బీఆర్ఎస్
టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, కోరుట్ల మున్సిపాలిటీ

ప్రశ్న: ఎల్ఆర్ఎస్ అనుమతి ఎన్ని ఇచ్చారు?
జవాబు: పట్టణంలో 1257 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 442 దరఖాస్తులు పరిశీలించి అనుమతి ఇచ్చాం. మిగతా 815 దరఖాస్తులు ఇచ్చిన వారు సంప్రదిస్తే పరిశీలించి అనుమతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం.

ప్రశ్న: బీఆర్ఎస్ దరఖాస్తులకు అనుమతి ఇచ్చారా?
జవాబు: పట్టణంలో బీఆర్ఎస్ దరఖాస్తులు 409 వచ్చాయి. దరఖాస్తులు పరిశీలించినప్పటికీ, కోరు స్టే ఆర్డర్‌తో అనుమతులు ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ జీవో అంశం కోర్టులో పెండింగ్ ఉంది.

ప్రశ్న: ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ ద్వారా ఆదాయం ఎంత వచ్చింది?
జవాబు: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ద్వారా రూ.3 కోట్ల 59 లక్షలు, బీఆర్ఎస్ దరఖాస్తుల ద్వారా రూ.28.27లక్షల ఆదాయం మున్సిపల్‌కు సమకూరింది.

ప్రశ్న: ఆన్‌లైన్ బిల్డింగ్ అనుమతులు ఎన్ని ఇచ్చారు? ఆదాయం ఎంత?
జవాబు: ఆన్‌లైన్ సేవలు 10 జూన్ 2016 నుంచి ప్రారంభమైనవి. పట్టణంలో ఆన్‌లైన్‌లో 313 దరఖాస్తులు వచ్చాయి. అన్నింటికి అనుమతులు అందించాం. వీటి ద్వారా రూ.43 లక్షల ఆదాయం మున్సిపల్‌కు వచ్చింది.

– కోరుట్లటౌన్

బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

పర్యవేక్షణలోనూ 'ఆదర్శం'.. ● మోడల్ స్కూళ్లలో నిరంతర నిఘా..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడు స్కూళ్లలో సీసీ కెమెరాలు

సర్కార్ బడికి కార్పొరేట్ హంగులు

నిఘా నీడలో బడి



వీర్నపల్లి మోడల్ స్కూల్ భవనం

సర్కారు బడికి కార్పొరేట్ హంగులు దరి చేరాయి. ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించే మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం నిరంతరం నిఘాను ఏర్పాటు చేసింది. ఫలితంగా పర్యవేక్షణ.. భద్రత.. రేయింబవళ్లు మూడో కన్ను నిఘా ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏడు మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమార్పులకు శ్రీకారం చుట్టినట్లు అయింది. మోడల్ స్కూళ్లలో నిఘా నేత్రంపై కథనం..



స్కూల్‌లోని సీసీ కెమెరాల దృశ్యాలు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం నామాపూర్, బోయినపల్లి, ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌లో ఆదర్శ పాఠశాలలను 2013 జూన్ 23న ఏర్పాటు చేశారు. ఒక్కో స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు 'ఏ', 'బీ' సెక్షన్లతో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన సాగిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో 500 నుంచి 700 మంది విద్యార్థులున్నారు. వీరిపై నిరంతరం నిఘా ఉంచేందుకు ఆరు నెలల క్రితం ఒక్కో పాఠశాలలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందు కోసం రూ.50 వేలు వెచ్చించారు. ఉపాధ్యాయుల కదలికలు, పిల్లల ప్రవర్తన, విద్యాబోధనను నిరంతరం పర్యవేక్షించేందుకు అవకాశం ఏర్పడింది. నిఘా నీడలో పిల్లలు ఎంతో క్రమశిక్షణలో ఉండేందుకు వీలు కలిగింది. సీసీ కెమెరాలతో తరగతి గదితో పాటు స్కూల్ ఆవరణపైనా నిఘా ఉంటుంది. పక్షం రోజుల పాటు సీసీ కెమెరా పుటేజీ అందుబాటులో ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని చూసేందుకు అవకాశం ఉంది. జిల్లాలోని మోడల్ స్కూళ్ల భవనాలను రూ. 4 కోట్లు, హాస్టల్ భవనాన్ని రూ.1.40 కోట్లతో నిర్మించారు. భవనాల్లో మౌలిక వసతులు కల్పించారు. సీసీ కెమెరాలతో మోడల్ స్కూళ్లలో కార్పొరేట్ హంగులు కనిపిస్తున్నాయి.

నెరవేరుతున్న సదాశయం

ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుంది. ఇప్పటికిప్పుడు ఎన్ని బడిబాటలు పెట్టినా.. సమాజంలో సర్కారు బడిపై అదే బలమైన ముద్ర ఉంది. మోడల్ స్కూళ్లను ప్రారంభించడంతో పేద, మధ్యతరగతి వర్గాల్లో మళ్లీ సర్కారు చదువులపై క్రేజ్ పెరిగింది. మోడల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం బోధన ఉండడంతో ఆసక్తి పెరిగింది. ఈ విధానంతో సర్కారు సదాశయం నెరవేరుతోంది. మోడల్ స్కూళ్ల రాకతో పల్లెల్లోని సర్కారు బడిలో పిల్లలు కరువయ్యారు. అటు హాస్టల్ వసతి.. ఇటు అందమైన భవనం.. ఆంగ్ల మాధ్యమంలో బోధన... మెరుగైన ఫలితాలు రావడంతో మోడల్ స్కూళ్లపై ఆసక్తి పెరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరం నిఘాతో తల్లిదండ్రుల్లోనూ ఓ నమ్మకం కలుగుతోంది

అన్నింటా రాణిస్తున్నాం



మాది ఎల్లారెడ్డిపేట మండలం పదిర. నేను ఆరో తరగతి నుంచి వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో చదువుతున్నాను. మా నాన్న గీత కార్మికుడు. చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నాం. సీసీ కెమెరాలు రావడంతో క్రమశిక్షణ పెరిగింది.

– కోన అశ్రిత, పదిర

అల్లరి తగ్గింది



వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో విద్యాబోధన బాగుంది. మా నాన్న బీడీ కంపెనీ టేకేదార్. అమ్మ గృహిణి. సీసీ కెమెరాల ఏర్పాటుతో తరగతిగదిలో అల్లరి తగ్గింది. నేను ఏడో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నా. మంచి వాతావరణం ఉంది.

– వి.భానుప్రసాద్, గొల్లపల్లి

బహుముఖ ప్రయోజనాలు



మోడల్ స్కూల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుతో బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. నిరంతర పర్యవేక్షణకు అవకాశం ఏర్పడింది. తరగతి గదితో పాటు, స్కూల్ ఆవరణపై నిఘా ఉంటుంది. పిల్లల చదువులపైనా ఓ కన్నేసి ఉంచినట్లు అవుతుంది.

– ఎం.నారాయణగౌడ్, ప్రిన్సిపాల్

జ్యోతినగర్(రామగుండం): కరీంనగర్‌కు చెందిన రాజయ్య ఓ లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బెంగళూర్‌కు లోడ్‌తో లారీ తీసుకెళ్లాడు. అక్కడికి చేరుకునే లోపే ఇంటివద్ద తన తండ్రి మరణించాడని ఫోన్ వచ్చింది. కంగారు పడిన ఆయన ట్రాన్స్‌పోర్టు ఓనర్‌కు ఫోన్ చేసి తన తండ్రి చనిపోయాడని, వెనక్కి తిరిగి వస్తానని తెలిపాడు. లారీలోడ్ బెంగళూర్‌లో దింపి తిరిగి కరీంనగర్‌కు తీసుకువచ్చాకే విధుల్లోంచి దిగాలని యజమాని హుకూం జారీ చేశాడు. దిక్కు తోచని పరిస్థితుల్లో నాలుగు రోజుల తరువాత తన తండ్రి శవాన్ని చివరిచూపు చూసుకున్నాడు రాజయ్య.

ఇది ఒక్క రాజయ్య పరిస్థితే కాదు ప్రతి లారీ డ్రైవర్, క్లీనర్ నిత్యం అనుభవిస్తున్న వ్యథ. లారీనే వీరి ప్రపంచం. ఒక్కసారి స్టీరింగ్ పడితే కుటుంబం , ఇంటికష్టాలను మరిచి సరుకులను సురక్షితంగా గమ్యానికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్ల జీవనంపై ప్రత్యేక కథనం..



బతుకు చిత్రం

బతుకు చక్రం



లారీల్లోనే సగం జీవితం ● ఆపద వస్తే ఆదుకునే వారు కరువు ● పొట్టకూటికోసం కుటుంబాలకు దూరం ● దుర్భర జీవనంలో లారీడ్రైవర్లు, క్లీనర్లు

సుదూర ప్రయాణం

సామగ్రి, సరుకులు తీసుకెళ్లే లారీలు, వ్యాన్లు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటాయి. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి సరుకులు తీసుకెళ్తుంటాయి. బొగ్గు, కూరగాయలు, కోళ్లు, ఇతర సామాన్లు రవాణా చేస్తుంటాయి. వీటిని ఆయా ప్రాంతాలకు చేరవేయడంలో డ్రైవర్లు, క్లీనర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరికి ప్రాంతాలను బట్టి నెలసరి వేతనం డ్రైవర్‌కు 12000, క్లీనర్‌కు 6నుంచి 9 వేల వరకు ఇస్తుంటారు. వీరు నిత్యం 300 నుంచి 400 కిలోమీటర్ల సుదూర ప్రయాణం చేస్తుంటారు. ఒక్కోసమయంలో అత్యవసర సరుకులు ఉంటే 24గంటల్లోనే సరుకులు అక్కడ దిగుమతి చేయాల్సి ఉంటుంది. సరుకులను బట్టి అత్యధికంగా చంద్రాపూర్, పూణే, మహరాష్ట్ర, తమిళనాడు, బెంగళూరు, బెంగాల్, కోల్‌కతాకు రవాణా చేస్తుంటారు.

పక్షం రోజులకు ఇంటిముఖం

లారీడ్రైవర్లు, క్లీనర్లకు పక్షం రోజుల డ్యూటీ ఉంటుంది. వీరు డ్యూటీకి వెళ్లేప్పుడు భార్యపిల్లలు, తల్లిదండ్రులను పలకరించి వెళ్తుంటారు. ఇంటినుంచి డ్యూటీకి వెళ్లేప్పుడు ముఖంలో బలవంతపు చిరునవ్వుతో బయల్దేరుతారు. డ్యూటీఎక్కి స్టీరింగ్ పట్టగానే ఇంటిని మరిచిపోతారు. పిల్లలు ఏం చేస్తున్నారో, తల్లిదండ్రులు ఎలా ఉన్నారో, భార్య సరుకులు లేక ఎలాంటి ఇబ్బందులకు గురి అవుతుందో అనేవి ఏవి ఆలోచించరు. లారీల్లో లోడ్ చేసిన లక్షల విలువైన సామగ్రిని గమ్యస్థానానికి చేర్చేవరకు తమ ఏకాగ్రతను కోల్పోరు. లోడ్ దించిన తరువాతనే ఇంటికి బయల్దేరి వెళ్తారు. లైన్‌బండ్లు నడిపే లారీ డ్రైవర్లు, క్లీనర్లు పక్షం రోజుల తరువాత ఇంటికి చేరుకుంటారు.

హోటల్ తిండే దిక్కు

సరుకులు తీసుకెళ్లే లారీ డ్రైవర్లు ఎక్కువగా హోటల్‌లోనే భోజనం చేస్తారు. సరుకులు గమ్యస్థానానికి చేర్చాలనే ఆత్రుతతో వీరు సమయానికి భోజనం చేయరు. ఎక్కడో ఒక్క చోట ఆగి భోజనం చేయడం వల్ల ఉప్పులేని కూరలు, కల్తీ నూనెలతో వండే వంటకాలను తిని ఆనారోగ్య భారిన పడుతున్నారు. మరికొంత మంది దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు హోటల్లో భోజనం చేసే వీలు లేక సరుకులు వెంట తీసుకెళ్తారు. ఎక్కడో ఒకచోట లారీలను పక్కకు నిలుపుకుని వంట చేసుకుని కడుపు నింపుకుంటారు.

అడుగడుగునా ఇబ్బందులే

దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు అడుగడుగునా ఇబ్బందులు, వ్యయప్రయాసాలు ఎదురవుతాయి. ఆర్టీఏ, పోలీసుల నుంచి నిరంతరం ఇబ్బందులు ఎదురవుతాయి. వాహనాలు తనిఖీ చేసే ఆర్టీఏ, పోలీసుల అధికారులు వీరిని వేధింపులకు గురి చేస్తారు. ముక్కుముఖం తెలియని ప్రాంతంలో అధికారులు లారీలను నిలిపివేస్తారు. బండి ధృవపత్రాలు, పర్మిట్, ఓవర్‌లోడు, చివరికి యూనిఫాం సాకుతో ఎంతోకొంత గుంజడానికి యత్నిస్తారు.ఇవ్వకుంటే కేసులు రాస్తారు. లేకుంటే లారీలను స్టేషన్లకు, కార్యాలయాలకు తరలించి రోజుల తరబడి అక్కడే నిలిపివేస్తారు. దిక్కుతోచనిస్థితిలో లారీ డ్రైవర్లు వేరే ప్రాంతంలో ఉన్న ఓనర్లుకు సమాచారం అందించి సొమ్ము తీసుకొచ్చే వరకు నిద్రాహారాలు మాని వేచి చూస్తారు.జేబులో చిల్లిగవ్వ లేక, రోడ్లపై జాగారం చేస్తుంటారు. అటవీ ప్రాంతాల్లో అయితే వీరి కష్టాలు వర్ణణాతీతంగా ఉంటాయి. రాత్రి సమయంలో అక్కడ లారీ చెడిపోతే బిక్కుబిక్కున కాలం వెల్లదీస్తుంటారు లారీ డ్రైవర్లు.



కడసారి చూపులకు దూరం

దూర ప్రాంతాలకు సరుకులు తీసుకెళ్లే డ్రైవర్లు పక్షం రోజులకు గానీ ఇంటికి వెళ్లరు. దీంతో ఇంటి వద్ద ఏం జరిగినా అందుబాటులో ఉండరు. తమ భార్యాపిల్లలు అనారోగానికి గురైనా, దగ్గరి బంధువులు, స్నేహితులకు ప్రమాదం సంభవించినా, దగ్గరి వారు ఎవరైనా మరణించినా కడచూపులకు కూడా నోచుకోని బతుకులు లైన్‌బండ్ల డ్రైవర్లవి. ఒక్కసారి లారీ ఎక్కితే పక్షం రోజులకు గానీ ఇంటికి చేరని దుర్భర జీవితం వారిది.

పండుగరోజు విధులే..

ఒక ప్రాంతం నుంచి మరొక రాష్ట్రానికి వెళ్లే కోళ్ల వాహనాలు, ఇతర వస్తువులు రవాణా చేసే డ్రైవర్లు పండుగ రోజుల్లో బిజీగా గడుపుతారు. పండుగ రోజు ఇంటి వద్ద ఉంటామంటే వారికి కుదరదు. యజమానులు సైతం దీనికి అంగీకరించరు. పండుగ రోజులను బేస్ చేసుకుని చేసే వ్యాపారస్తులకు తప్పని సరిగా గడువు లోపు సరుకులు అందించాల్సి ఉంటుంది. దీంతో ఏ పండుగ వచ్చినా డ్రైవర్లు, క్లీనర్లు విధుల్లో ఉండాల్సిన పరిస్థితే. పండుగ రోజు భార్యపిల్లలు, తల్లిదండ్రులతో సంతోషంగా పడపలేని దుస్థితి. వారితో కలిసి పండుగ భోజనం చేయలేని పరిస్థితి.

చచ్చినా దిక్కులేదు..

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా లారీ ప్రమాదాలు జరుగుతుంటాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఎక్కడో మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదంలో మరణిస్తాడు. అతడిని కనీసం తాకడానికి కూడా అక్కడ దిక్కుండరు. శవాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి ఎవరూ ఉండరు. వారి భార్యా పిల్లలకు చేయూతనివ్వడానికి యజమానులు ముందుకు రారు. దీంతో లారీ ప్రమాదంలో మృతి చెందిన చాలా మంది డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

సరదాగా నేర్చుకున్నదే.. జీవితమై..

సరదాకోసం నేర్చుకున్న డ్రైవింగ్ జీవితం అయ్యిందని పలువురు లారీ డ్రైవర్లు అంటున్నారు. లారీ డ్రైవింగ్ ఇప్పుడు జీవితం అయ్యిందని, వేరే పని చేయలేక పోతున్నామని అంటున్నారు. గంటల తరబడి లారీ నడిపితే వెన్ను ముకనొప్పి వస్తుందని, జ్వరాల బారిన పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.50 ఏళ్లు పైబడితే నిల్చోవడానికి కూడా ఓపిక లేకుండా పోతుందని, తమ ముందు తరాల వారు ఈ వృత్తిలోకి రావద్దని కోరుతున్నారు.



లారీనే మాకు అన్నీ..



ఇంటి నుంచి బయటకు వెళితే లారీనే మాకు అన్నీ. వాన వచ్చినా, ఎండ కొట్టినా మాకు సర్వస్వం మా వద్ద ఉన్న లారీనే. అన్నం వండుకోవడం, కూర చేసుకోవడం సరదాగా అందరం కలిసి ఒక చోట భుజించడం మాకు దినచర్యలో ఓ భాగం. మాకు ఆపదలు వస్తే పట్టించుకునే వారు తక్కువ శాతం మంది ఉంటున్నారు. – రాజు, క్లీనర్, దేవాపూర్


పదిహేను రోజుల పాటు ప్రయాణం



ఇంటి నుంచి వాహనంపై డ్యూటీకి వస్తే పది రోజులకు పైగా బయటనే ఉంటాము. వాహనంలోనే గ్యాస్‌స్టవ్, వంట పాత్రలు అన్ని వెంట తీసుకు పోతాం. భోజనం సమయంకు గంట ముందు వసతి ఉన్న వద్ద వాహనం నిలిపి డ్రైవర్, హెల్పర్లము కలిసి వంట చేసుకుంటాం. హోటళ్లలో తింటే మాకు వచ్చే సగం ఆదాయం అటే పోతుంది.

– హమీద్, క్లీనర్, ఉత్తరప్రదేశ్

ప్రభుత్వం ఆదుకోవాలి



వాహనాలపై పని చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రమాదం జరిగితే మమ్మల్ని సరిగ్గా పట్టించుకోరు. మేము రోడ్డుపై నిబంధనల ప్రకారం వెళ్లినా చిన్న వాహనాల వారు వచ్చి లారీలనుఏ ఢీకొంటే పెద్ద వాహనం కాబట్టి మాపైనే కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణం అంటే మాకు ప్రాణ సంకటంగా మారింది.

– బాలకృష్ణ, డ్రైవర్, మందమర్రి

లాంగ్ జర్నీతో కుటుంబాలకు దూరం



లాంగ్ జర్నీతో కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నాము. భారీ యంత్రాలను తీసుకెళ్లాలంటే మేము ఇంటిని, ఇల్లాలును మరిచి లారీపైనే దృష్టి పెట్టి క్షేమంగా, సురక్షితంగా గమ్యానికి చేరుస్తాము. ఇంటి కష్టాలను మేము పట్టించుకోవడంలేదని భాధగా ఉంది. జీవించాలంటే కష్టపాలి కదా అనే విధంగా బతుకు వెళ్లదీస్తున్నాము.

– బాలకృష్ణన్, డ్రైవర్, తమిళనాడు